



# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 30-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 170 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏపీ సర్కార్ సరికొత్త రికార్డు..

### రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 'ఉపాధిహామీ' పనులు

### దేశంలోనే మూడో స్థానంలో నిలిచిన ఏపీ

### గ్రామీణ పేదల పాలిట వరంగా మారిన సీఎం జగన్ ముందుచూపు



అమరావతి: రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం రికార్డు స్థాయిలో పేదలకు పనులు కల్పించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపు, ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగానికి తన సమీక్షలతో చేసిన మార్గనిర్దేశం ఉత్తమ ఫలితాలను ఇచ్చింది. కేంద్రం ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి పేదలకు అండగా ప్రభుత్వం నిలిచింది. అధికార యంత్రాంగం ఈ పథకం అమలులో చూపిన చిత్తశుద్ధి కారణంగా జాతీయస్థాయిలో ఉపాధి హామీ పథకంను అత్యధికంగా వినియోగించుకున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది.

2020-21 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రానికి మొత్తం 25.25 కోట్ల పనిదినాలను కేంద్రం లక్ష్యంగా కేటాయించింది. అయితే ఈ నెల (29.3.2021) నాటికే మొత్తం 25.43 కోట్ల పనిదినాలను పేదలకు కల్పించడం ద్వారా కేంద్రం ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ కింద ఏడాది కాలంలో (29.3.2021 నాటికి) రూ.10,170 కోట్లు వ్యయం చేసింది.

దీనిలో కూలీలకు వేతనాల

తరువాయి 2లో..

## ఏప్రిల్ 1న కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోనున్న సీఎం జగన్



గుంటూరు : ఏప్రిల్ 1న ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోనున్నారు. గుంటూరు భారత్‌పేటలోని 140వ వార్డు సచివాలయంలో ఆయన కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోనున్నారు. భారత్‌పేటలోని 140వ వార్డు సచివాలయాన్ని ఎంపీ మోపిదేవి వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆర్థిక భారం పడుతున్నప్పటికీ కోవిడ్ నియంత్రణకు అన్నిచర్యలు చేపట్టామని పేర్కొన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్‌లో ముందున్నామన్నారు.

రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి సచివాలయాల్లో కోవిడ్ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రజల్లో అపోహలు తొలగాలి, ప్రభుత్వ సలహాలు, సూచనలు పాటించాలని ఎంపీ మోపిదేవి సూచించారు.

## రెండు బస్సులు, లారీ ఢీ.. ముగ్గురి మృతి





విజయనగరం : విజయనగరం జిల్లాలో ఈ ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. రెండు ఆర్టీసీ బస్సులు, లారీ ఒకదాన్నొకటి ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విజయనగరం మండలం సుంకరిపేట వద్ద విశాఖ, విజయనగరం నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. టైరు పేలి విజయనగరం బస్సును విశాఖ బస్సు ఢీకొంది. ఇంతలో వెనుక నుంచి వస్తున్న గ్యాస్ సిలిండర్ల లారీ విజయనగరం బస్సును ఢీకొంది. మూడు వాహనాలు పరస్పరం ఢీకొనడంతో ఒకే ఆర్టీసీ బస్సులో ఉన్న ఇద్దరు డ్రైవర్లు ఎస్.ఆశీర్వాదం(58), దేవుడు(55), మరో ప్రయాణికుడు మృతిచెందారు. ప్రమాదంలో మరో 40 మందికి గాయాలైనట్లు డీఎస్పీ అనిల్ కుమార్ తెలిపారు.

సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని క్షతగాత్రులను జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం 10 మందిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. మృతిచెందిన

తరువాయి 2లో..

## నామినేషన్ వేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గురుమూర్తి



నెల్లూరు : తిరుపతి పార్లమెంట్ ఉపఎన్నికకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి నెల్లూరు కలెక్టరేట్‌లో నామినేషన్ వేశారు. ముందుగా ఆయన నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి చేరుకొని దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీఆర్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గురుమూర్తి నివాళులు అర్పించారు. తర్వాత వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో ర్యాలీగా గురుమూర్తి కలెక్టరేట్‌కు చేరుకొని మూడు సెట్ల? నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశీస్సులతో నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. ప్రజల నుంచి ఆశీస్సులు ఉండాలని కోరుతున్నానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కన్నబాబు, బాలి నేని శ్రీనివాసరెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, గౌతమ్‌రెడ్డి,

తరువాయి 2లో..

### హోలీ శుభాకాంక్షలు తెలిపిన సీఎం వైఎస్ జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో పేర్కొన్నారు. 'ఆప్యాయత, ప్రేమ, సంతోషాల హరివిల్లు హోలీ! ప్రతి ఒక్కరి జీవితం ఆనందాలతో నిండాలన్న ఆకాంక్ష

తరువాయి 2లో..

## తిరుమల వచ్చే భక్తులపై తితిదే ఆంక్షలు

తిరుపతి: శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకొనేందుకు తిరుమల వచ్చే భక్తులపై తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఆంక్షలు విధించింది. శ్రీవారి దర్శనం టికెట్లు ఉన్నవారికే తిరుమలకు అనుమతిస్తామని అధికారులు స్పష్టంచేశారు. కరోనా వైరస్ కేసులు రాష్ట్రంలో మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో పలు ఆంక్షలు విధించింది. నడకదారి భక్తులకు ముందురోజు ఉదయం 9గంటల నుంచి అనుమతి ఉంటుందని అధికారులు తెలిపారు. అలాగే, వాహనాల్లో వచ్చేవారికి ముందురోజు మధ్యాహ్నం 1నుంచి అనుమతిస్తామని స్పష్టంచేశారు. మరోవైపు, రాష్ట్రంలో తాజా కరోనా కేసుల్లో అత్యధికంగా 181 కొత్త కేసులు చిత్తూరు జిల్లాలోనే నమోదు కావడం గమనార్హం.






## క్షేత్రస్థాయిలో బలమైన పార్టీ తెదేపా

### పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

తిరుపతి: క్షేత్రస్థాయిలో పటిష్ఠమైన పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. తెదేపాకు భవిష్యత్తు లేదని కొందరు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తోసి పుచ్చారు. పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తిరుపతిలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ఆయన ప్రసంగించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విజయం తెదేపాదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "తెదేపా ఏనాడు ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టలేదు. కక్ష సాధింపులు తెదేపాను ఏం చేయలేవు. రెండేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం అప్పుల పాలైంది. అభివృద్ధి కంటే ప్రచారం కోసమే ఎక్కువ ఖర్చు పెట్టింది. ఇసుకపై రూ.5 వేల కోట్ల దోపిడీకి తెరలేపింది. తిరుపతి పవిత్రతను కాపాడాలంటే ఉప ఎన్నికలో వైకాపాను ఓడించాలి. అధికార పార్టీ వాలంటీర్లతో భయపెట్టి ఓట్లు వేయించుకుంటోంది. ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేయకుంటే పథకాలు ఆపుతామని వాలంటీర్లు బెదిరిస్తే రికార్డు చేయండి. రికార్డు చేసి పంపిస్తే రూ.10 వేలు పారితోషికం ఇస్తాం." అని అచ్చెన్నాయుడు అన్నారు.



## 'రాకాసి ఓడ' కదిలింది!



కైరో: ఈజిప్టులోని సూయిజ్ కాలువలో చిక్కుకుపోయిన భారీ కంటైనర్ నౌక 'ఎవర్ గివెన్' ఎట్టకేలకు కదిలింది. నౌక ప్రయాణంలో ఏర్పడ్డ అవాంతరాలను అధికారులు పరిష్కరించడంతో ఈ రాకాసి ఓడ ప్రయాణం మొదలైంది. దీంతో ఇప్పటికే భారీగా జామ్ అయిన ఇతర నౌకలకు మార్గం సుగమమైనట్లు సూయిజ్ కాలువ నిర్వహణ సంస్థ వెల్లడించింది. దాదాపు 20వేల కంటైనర్లతో వెళ్తున్న ఎవర్ గివెన్ నౌక.. గత మంగళవారం సూయిజ్ కాలువలో అడ్డంగా తిరిగి చిక్కుకున్న విషయం తెలిసిందే.

ఓడ కూరుకుపోయిన ప్రాంతంలో ఇసుక, బంకమట్టిని డ్రెడ్జర్లతో తవ్వుతూ.. మరోవైపు టగ్‌బోట్ల సహాయంతో నౌకను కదిలించే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగించారు. అలా ఓడ కింద ఇసుకను తవ్వి నీటిని పంప్ చేశారు. వీటికి తోడు వాతావరణం కూడా సహకరించడంతో ఈ భారీ నౌక ప్రయాణానికి మార్గం సుగమమైనట్టు నిపుణులు వెల్లడించారు.

ఆసియా, యూరప్‌ల మధ్య సరుకులు రవాణా చేసే ఈ భారీ

తరువాయి 2లో..

# 27వ వార్డ్ వార్డులో కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి పర్యటన



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జీవీఎంసీ 27వ వార్డ్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వార్డులోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి పర్యటించి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా శ్రీనగర్లోని పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి గొలగాని వీరారావు బుజ్జి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తరువాత పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి మాట్లాడుతూ కార్పొరేటర్ గా ఎన్నికైన వెంటనే పార్టీ ఆవిర్భావ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని,నేటి నుండి వార్డ్ కార్యాలయంలో ఎల్లవేళల అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తన మీద అపారమైన నమ్మకం,గౌరవంతో గెలిపించినందుకు వార్డు ప్రజలకు సేవ చేసి ఋణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. వార్డ్ అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేటర్ గా గెలిచిన వీరరావు బుజ్జి బాధ్యతాయుతంగా మెలిగి అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తారన్నారు. వార్డులో తెలుగుదేశం పార్టీ కీర్తిప్రతిష్ఠలు మరింత పెరిగే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మీశివ ప్రసాద్, టీడీపీ నగర కార్యనిర్వాహక కార్యదర్శి పీవీ రమణారావు,మాజీ కార్పొరేటర్ హేమలత బాబీ,కోటేశ్వర రెడ్డి, సూరిబాబు,గుర్రాచారి, శంకర రెడ్డి,వెంకన్న,ఆశిష్,నాగేంద్రరెడ్డి,రమేష్,కనకరావు, గురునాధారావు తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చిన మాట నెరవేర్చడములో

# వైసిపికి సాటి ఎవ్వరులేరు

- పెదముషిడివాడ అభివృద్దే నాధ్యేయం - పెదముషిడివాడ సర్పంచ్ పల్లా



పరవాడ:మటతప్పకుండా.. మడంతిప్ప కుండా ఇచ్చిన మాటనేరవేర్చడములో వైసిపికీ సాటి ఎవ్వరుహేరుఅని పెదముషిడీవాడ సర్పంచ్ పల్లా నాగమణి కుమారుడు కబడ్డీ అప్పారావు తెలిపారు. సోమవారము పెదముషిడివాడ శివారులో గల గండివానిపాలెం కాలనీలో ఎన్ అర్ జియస్ నిదులు ఐదులక్షలు రూపాయాలు వెచ్చించి సిసిరోడ్డుకు శంకుస్దాపన చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక సర్పంచ్ పల్లా నాగమణికుమారుడు పల్లా (కబడ్డీ)అప్పారావు హజరైన్నారు.అనంతరము అయన మాట్లడుతూ గ్రామాలు అభివృద్ది వైసిపితోనే సాద్యమనీ అన్నారు.సర్కార్ ప్రభుత్వము అందజేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని కుల,మత,వర్గ లింగ విచీక్షత లేకుండా రాజకీయాలుకు అతీతింగా లబ్దిదారులు అందరికీ అందజేయడమే మాద్యేయమనీ అన్నారు. ఈకార్యక్రమంలో వైసిపి ఎంపిటిసి అభ్యర్ది నందవరపు శ్రీను,ఒమ్మి అర్జున్ , యలమర్తి బుజ్జి,నరపిన్నీశ్రీను, బొబ్బరిశ్రీను, సూరి, సునీల్ , శివ,వీరలింగం, పైడిరాజు తథితర్లుపాల్గోన్నారు.



*జీవీఎంసీ జోన్ 4 చెందిన గౌరిస్ట్రీట్ వాలంటీర్ కుటుంబ నేపథ్యంలో భర్త కు చేదోడుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేయటం లో తృప్తి ఉంటుందని చిన్న వయసు లో ఉన్న తన కొడుకు తో ప్రజల కు పెన్షన్స్, సంక్షేమ పథకాల చేరువలో ఎండలో సైతం తన భాద్యతలు సక్రమంగా నిర్వహిస్తున్న వాలంటీర్ అడపా భాగ్యలక్ష్మి ని ప్రజలు ఎంతగానో మెచ్చుకొంటున్నారు*

### ఎమ్మెల్యే కన్నబాబురాజు సహకారంతో

# అభివృద్ది వైపు అచ్యుతాపురం

### సర్పంచ్ కూండ్రపు వి కె వెంకునాయుడు



అచ్యుతాపురం : ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు) సహకారంతో అచ్యుతాపురం పంచాయితీని అభివృద్ది వైపు పరుగులుతీయస్తానని సర్పంచ్ కూండ్రపు విమల కుమారి వెంకునాయుడు అన్నారు . అచ్యుతాపురం లో చురుకుగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆదివారం వారు పరిశీలించారు . ఈ సందర్బంగా సర్పంచ్ వి కె వెంకునాయుడు మాట్లాడుతూ పారిశుధ్యం , మంచినీటి సరఫరా మెరుగుపరచేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి లక్ష్మణరావు తదితరులు ఉన్నా రు .

### వేలమామిడి కు మంచినీటి

# ట్యాంకు పనులు పూర్తి చేయండి



అనంతగిరి : అనంతగిరి మండలం , పెదకోట పంచాయతీ వేలంమామిడి గ్రామంలో బిజెపి జడ్పీటీసీ, అభ్యర్థి S. రాజు మరియు కార్యకర్తలు పాంగి. నాగేశ్వరరావు,దూరుదోర,. S. ప్రసాద్., S. సోనీ.,.వేలంమామిడి గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకు కున్నారు. మా గ్రామంలో 23,లక్షల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణం అసంపూర్తి గా ఉండి పోయిందని. మాకు కూలి వేతనాలు కూడా చెల్లించ లేదని గ్రామస్థులు తెలిపారు.దీని ప్రభుత్వాధికారులు స్పందించి.వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి మా గ్రామానికి మంచి నీరు అందించాలని బీజేపీ మండల జడ్పీటీసీ అభ్యర్థిమరియు కార్యకర్తలు కోరుతున్నారు .

మొదటి పేజీ తరువాయి

## ఏపీ సర్కార్ సరికొత్త రికార్డు..

కిందనే 5,818 కోట్లు చెల్లించింది. ఇక స్కిల్డ్ వేజెస్, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ. 3,965 కోట్లు వ్యయం చేసింది.

**వలస కూలీలకు అండగా ఉపాధి హామీ..**

కరోనా సంక్షోభ సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి పొట్ట చేతపట్టుకుని వచ్చిన వలస కూలీలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలతో వారికి ఉపాధి హామీతో పనులు కల్పించారు. ఒక్కసారిగా లక్షల సంఖ్యలో వలస కూలీలు రాష్ట్రంలోని తమ సొంత గ్రామాలకు చేరుకోవడం, అదే సమయంలో కరోనా లాక్డౌన్ వల్ల స్థానికంగా వున్న వారికి కూడా పనులు లేని పరిస్థితులను ప్రభుత్వం సవాల్గా తీసుకుంది. అన్ని కరోనా నివారణ, రక్షణ చర్యలతో గ్రామీణ పేదలకు, వలస వచ్చిన కూలీలకు ఉపాధి హామీ ద్వారా పనులు కల్పించడంలో విజయం సాధించింది. వివిధ రాష్ట్రాల నుంచి తిరిగి వచ్చిన వలస కూలీలు 6.35 లక్షల మందికి జాబ్కార్డులను మంజూరు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.36 లక్షల జాబ్కార్డ్ లను తిరిగి యాక్టివేట్ చేశారు. అలాగే రాష్ట్రంలో వున్న మరో 2.44 మందిని అప్పటికే యాక్టీవ్గా వున్న కార్డులలో సభ్యులుగా నమోదు చేశారు. ఉపాధి కూలీలు భౌతిక దూరాన్ని పాటిస్తూ, శానిటైజర్లను వినియోగించేలా చేస్తూ, ఉపాధి పనులు కల్పించారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన పిలుపునకు స్పందనగా గత ఏడాది జూన్ 9వ తేదీన ఒకే రోజు 54 లక్షల మందికి రికార్డు స్థాయిలో ఉపాధి పనుల్లో పాల్గొనడం విశేషం.

**పచ్చదనానికి పెద్దపీట**

రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత సాధించేందుకు, రైతులకు వివిధ వర్గాలకు మేలు చేసేందుకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనుల్లో భాగంగా ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చింది. 37,870 మంది రైతులకు చెందిన 56,675 ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధి, 10,706 కి.మీ. పొడవునా రోడ్డుకు ఇరువైపులా 42.83 లక్షల మొక్కల పెంపకం, 11,928 హౌసింగ్ లే అవుట్స్ లో 16.69 లక్షల మొక్కల పెంపకం, 2707 బ్లాక్లలో 4.78 లక్షల మొక్కల పెంపకం, 389 ప్రభుత్వ పాఠశాలల్లో 34 లక్షల మొక్కలు, 1327 రైతులకు చెంది పొలంగట్లపై 2.05 లక్షల మొక్కలు, రైల్వేకు చెందిన 34 ప్రాంతాల్లో 13 వేల మొక్కల పెంపకం ద్వారా పేదలకు ఉపాధి కల్పించింది. అలాగే ప్రతి మొక్కను కాపాడేందుకు తొలిసారిగా వాటికి ట్రీగార్డ్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. రైతాంగానికి వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడేలా ఉపాధి హామీ కింద ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నీటిసంరక్షణ, చెరువుల పూడికతీత వంటి కార్యక్రమాల ద్వారా నీటివనరుల వృద్ధిపై దృష్టి సారించింది.

### సమర్ధ నాయకత్వం, సమిష్టి కృషితోనే ఉపాధి హామీ రికార్డు : మంత్రి పెద్దిరెడ్డి

రాష్ట్రంలో ఉపాధి హామీ ద్వారా రికార్డు స్థాయిలో గ్రామీణ పేదలకు పనులు కల్పించడంలో సీఎం జగన్ సమర్థ నాయకత్వం, దానిని ఆచరణలో క్షేత్రస్థాయిలో అమలు చేయడంతో అధికార యంత్రాంగం చేసిన సమిష్టి కృషి వుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మరో రెండు రోజుల్లో (మార్చి 31నాటికి) 26 కోట్ల పనిదినాల మైలురాయిని కూడా అధిగమిస్తామని స్పష్టం చేశారు. సీఎం జగన్ ఈ రాష్ట్రంలో పనులు లేక ఇతర ప్రాంతాలకు ఏ ఒక్కరూ వలస వెళ్లే పరిస్థితి లేకుండా చేయాలనే లక్ష్యంతోనే నిత్యం పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు, కల్పిస్తున్న పనులు అర్హులైన పేదలకు చేరే వరకు విశ్రమించకుండా ముందుకు సాగాలన్న సీఎం ఆదేశాలతోనే ఈ విజయం సాధ్యపడిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఆర్థిక సంవత్సరంలో దీనిని మించి నిధులను ఈ రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# 'రాకాసి ఓడ' కదిలింది!

నౌక 'ఎవర్ గివన్' సూయిజ్ కాలువలో చిక్కుకుపోవడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపించింది. నౌకలో ఒక భాగం భూమిలోకూరుకుపోవడంతో దీన్ని తిరిగి కాలవలోకి తీసుకొచ్చేందుకు దాదాపు వారం రోజులుగా అంతర్జాతీయ నిపుణుల బృందం తీవ్ర కృషి చేసింది.

**భారీ నౌక అంతరాయం వల్ల ప్రభావం..**

- 400 మీటర్ల పొడవున్న 'ఎవర్ గివన్'లో 20 వేల కంటైనర్లతో బయలుదేరింది. నౌక బరువు 2లక్షల 20వేల టన్నులు నౌక నిలిచిపోవడంతో రోజుకు రూ.65,205 కోట్ల (9 బిలియన్ డాలర్లు) వ్యాపారం స్తంభించింది. భారీ నౌక చిక్కుకుపోవడంతో సూయిజ్ కాలువ మీదుగా వెళ్తున్న దాదాపు 369 నౌకలు మార్గమధ్యంలోనే నిలిచిపోయాయి. వీటిలో గొర్రెలు, ఆయిల్ ట్యాంకర్లు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ ట్యాంకులూ ఉన్నాయి. సూయిజ్ కెనాల్ మార్గం నుంచి అత్యధికంగా చమురు దిగుమతి చేసుకొనేది కూడా భారత్ దేశమే. ఈ మార్గంలో భారత్కు నిత్యం 5,00,000 పీపాలు, చైనాకు 4,00,000 పీపాల చమురు దిగుమతి అవుతోంది. దీంతో చమురు ధరలపై ప్రభావం పడే అవకాశాలున్నాయని నిపుణుల అంచనా. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సరుకుల్లోనూ జాప్యం కానుంది. ప్రస్తుతం సూయిజ్ కాలువలో ఏర్పడ్డ ఈ ట్రాఫిక్ క్లియర్ అయ్యేందుకు మరో మూడు రోజుల సమయం పడుతుందని అధికారులు అంచనా.

### నామినేషన్ వేసిన వైఎస్సార్సీపీ అభ్యర్థి గురుమూర్తి

ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామితో పాటు చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన పలువురు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, అభిమానులు హాజరయ్యారు. ఇక ఎంపీ బల్లి దుర్గాప్రసాద్ ఆకస్మిక మరణంతో తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే.

### హెూలీ శుభాకాంక్షలు తెలిపిన సీఎం వైఎస్ జగన్

హెూలీ! ఈ హెూలీ పండుగ వేళ రాష్ట్రంలోని ప్రతి ఇంటా సంతోషాల సప్త వర్ణాలు వెల్లివిరియాలని నిండు మనసుతో కోరుకుంటున్నాను!' అని ట్వీట్ చేశారు.

### రెండు బస్సులు, లారీ ఢీ.. ముగ్గురి మృతి

ఆశీర్వాదం స్వస్థలం విజయనగరం బొగ్గులదిబ్బ, దేవుడిది గంట్యాడ మండలం లక్కిడాం ప్రాంతాలుగా పోలీసులు గుర్తించారు. కాగా, ఆశీర్వాదం మరో గంటలో డ్యూటీ దిగాల్సి ఉండగా.. దేవుడు డ్యూటీ ఎక్కాల్సి ఉండటంతో ఇద్దరూ ఒకే బస్సులో ప్రయాణించారు.

ఘటన జరిగిన ప్రాంతంలో డంపింగ్ యార్డు ఉండటంతో చెత్తను తగులబెట్టారు. దీంతో పొగ రహదారిని కమ్మేసింది. ఈ సమయంలో అటుగా వచ్చిన వాహనాలకు దారి కనిపించలేదు. దీంతో పాటు వాహనాల అతివేగం ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కిషోర్ కుమార్, ఎస్పీ రాజకుమారి సంఘటనా ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి: సీఎం**

రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి జగన్ ఆరా తీశారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

# నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి ..



కంచరపాలెం : నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ క్రిష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు బిసి ల హక్కుల సాధనకై బీసీల హక్కుల వారిని చైతన్యపరిచేందుకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశాఖ జిల్లా డబ్బీరు కుమారస్వామి అధ్యక్షతన ఉత్తర నియోజక వర్గం పరిధి మురళీ నగర్ వద్ద నున్న కేరళ కళాసమితి భవన్ లో సోమవారం బీసీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ క్రిష్ణయ్య హాజరయ్యారు .ఈ సందర్బంగా కార్యక్రమంలో ఉద్దేశించి కృష్ణయ్య మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు 50% శాతం రిజర్వేషన్లు కల్పించాలని , విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ వ్యతిరేకించాలని పేర్కొన్నారు .విదేశీ విద్యా దీవెన పథకం కింద నిధులను విడుదల చేయాలని బీసీ ఆడపిల్లల పెళ్లి కానుక పథకాన్ని పునరుద్ధరించాలని ఈ పథకం కింద పెళ్లి సమయంలో రూ 2 లక్షలు రూ ఇవ్వాలని, బి.సిలకు స్వయం ఉపాధి పథకం క్రింద ప్రతి ఎమ్.ఎల్.ఎ నియోజక వర్గానికి 2 కోట్లు రూపలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు .బడుగు బలహీన వర్గాలను బీసీ కులాలను అణగదొక్కాలనే దృక్పథంతో నరేంద్రమోడీ ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల రిజర్వేషన్లను చేసేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు .అటు దేశానికి ఇటు రాష్ట్రానికి వెన్నెముకగా నిలిచిన బీసీల హక్కులను ఉల్లంఘించాలనే ఉద్దేశంతో నరేంద్ర మోడీ ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా పలికారు .ఏదేమైనా బిసి కులాలను అణగదొక్కితే సహించేది లేదని ప్రజా గర్జన పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని తెలిపారు .విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా

ఉధ్యమకారులకు మరియు నిరసన దీక్షలు చేస్తున్న వారికి మద్దతు తెలుపుతామన్నారు .కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు ,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చల్లగాలా నూక నమ్మ ,విశాఖ యూత్ జనరల్ సెక్రటరీ యూ వెంకటగిరి , భరణికాన రామారావు ఏ నారాయణ, నక్కా పద్మ ఈసరపు వెంకటలక్ష్మి బొట్టా రమాదేవి, అంతకాపల్లి లక్ష్మి ,గోల జయలక్ష్మి ధనకోటి రామ అధిక సంఖ్యలో బీ సి సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు .

# అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన



భీమునిపట్నం : భీమిలి మండలం రాజుల తాళ్లవలస, తాటితూరు, చిప్పాడ గ్రామ పంచాయితీలలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి. ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి) పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసారు. అనంతరం పంచాయితీల నూతనంగా ఏర్పాటు చేసిన మూడు సచివాలయాలలను ప్రారంభించారు.. అలాగే తాటితూరు సర్పంచ్ సిరిగిది సంతోషి, తాళ్లవలస సర్పంచ్ బోణి జగ్గమ్మ ,చిప్పాడ సర్పంచ్ వెంపాడ రమావతి సర్పంచులను మరియు వార్డు మెంబర్ లను మంత్రి అభినందించారు.అలాగే రాబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికలలో కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థులను ఎలా గెలిపించుకున్నారో మిగిలిన అభ్యర్థులను అలాగే గెలిపించాలని కోరారు. అధికార పార్టీలో ఉన్న సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపిస్తే పంచాయితీలను మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దాట్ల పెద్ద బాబు , వాసు రాజు , జడ్పీటీసీ అభ్యర్థి గాడు వెంకటప్పడు, మండల పార్టీ ప్రెసిడెంట్ చెల్లూరి పైడప్పడు, బోణి బంగారు నాయుడు, ఎలమంచిలి సూర్యనారాయణ, సమ్మిడి శ్రీను, కోటి రెడ్డి, దుర్గారావు, సురేష్, గాడు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ తెలుగమ్మాయి టాప్ 75 అభ్యర్థుల కామన్ పోస్టర్ విడుదల చేసిన ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ




విశాఖపట్నం : ఇంతవరకు ఎన్నడూ లేని విధంగా విశాఖ కు సంబంధించి అతి పెద్ద సాంస్కృతిక , సంస్కృతి ని ప్రతిభింబించే తెలుగు టైటిల్ కు అంత సిద్ధం . ఒకేసారి ఇంత మంది ఒక కాంటెస్ట్ లో పోటీ లో పాల్గొనడం విశాఖ చరిత్ర లో మొదటి సారని వీరు మామ తెలిపారు.

## 30న మండలంలో పర్యటించనున్న ఎంపి, ఎమ్మెల్యే

కొయ్యూరు :ఈ నెల 30వ తేదీన అరకు ఎంపి గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీలు కొయ్యూరు మండలంలో పర్యటించనున్నారని వైసిపి మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కొప్పు రాజులమ్మ తెలిపారు. పర్యటనలో భాగంగా ముందుగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నల్లగొండ, బంగారమ్మపేట, అంతాడ సర్పంచ్‌ల విజయోత్సవ ర్యాలీలో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ హాజరు కావాలని కోరారు.

## రాజాం నగర పంచాయతీని మున్సిపాలిటీగా గుర్తించడం హర్షణీయం

*- రాజా మున్సిపాలిటీకి త్వరలో ఎన్నికలు కూడా జరుగనున్నాయి*

*- రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు*




రాజాం : రాజాం నగరపంచాయతీని మున్సిపాలిటిగా గుర్తించడం వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చలవేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. సోమవారం రాజాం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే కంబాల జోగులు మాట్లడుతూ సకాలంలో రాజాం పట్టణ జనాభాను, ఓటర్లును పరిగణలోకి తీసుకుని సరైన నిర్ణయం తీసుకున్నారని, త్వరలో రాజాం మున్సిపాల్టీకి ఎన్నికలు కూడా జరుగనున్నాయని అన్నారు. మున్సిపాల్టీగా ఏర్పాటుపై హర్షం తెలిపారు. నగరంలో తాము చేస్తున్న వార్డు పర్యటనల పట్ల ప్రజలలో నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రాజాం నియోజకవర్గ శాసనసభ్యులు,రాజాం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కంబాల జోగులు వెల్లడించారు.

ఆ ప్రాంతంలో కాలువ నిర్మాణం సరిగా లేకపోవడం గమనించిన ఎమ్మెల్యే సిబ్బంది పిలిచి అదే సమయంలో కాలువలో పూడిక తీయించి, కల్వర్టు నిర్మాణం సక్రమంగా చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం శాసన సభ్యులు కంబాల మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగే విధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వార్డుల పర్యటన చేస్తున్నామన్నారు.ఎన్నికల సమయంలోనే కాకుండా అనంతర కాలంలో కూడా ప్రజల వద్దకు నేరుగా నాయకులే వెళ్లి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నాయకుల పట్ల నమ్మకాన్ని పెంచుతున్నా మన్నారు. వార్డులలో ప్రజా సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించినట్లు చెప్పారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క వార్డులో పర్యటనలు చేసి ఆయా ప్రాంతాలలో సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తగిన చొరవ చూపుతున్నామన్నారు. తాము చేస్తున్న పర్యటనలలో అధికారులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని, అందువలన సమస్యలు వెంటనే పరిష్కారం అవుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు రెడ్డి రమేష్, పొగిరి లెనిన్ బాబు, బొమ్మన మున్నా, పొగిరి లెనిన్, కెంబూరు సతీష్, సింబాల రాము, మెహర్ తదితరులు ఉన్నారు.

## నేడు అవంతీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ లో కియా మోటార్స్ సంస్థ జాబ్ మేళా

భీమునిపట్నం : అవంతీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ మరియు ఏ పి పి.ఎస్ ఎస్ డి సి సంస్థ సంయుక్తంగా ఈ నెల ముప్పయి న అనగా మంగళవారం నిరుద్యోగ యువతకు కియా మోటార్స్ సంస్థ జాబ్ మేళా నిర్వ హించ నున్నారు దీనికి విద్యార్హత డిప్లొమా 2016,2017,2018,2019,2020, సంవత్సరాల లో పాసైన అ న్ని బ్రాంచీల విద్యార్థులు అర్హులు కావున యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వలసినదిగా కోరారు.

ఇందులో అవంతి విద్యా సంస్థల అధిపతి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ము త్తం శెట్టి శ్రీనివాసరావు ,జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం ప్రియాంక ,మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఐ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎస్ వి గణేష్, డైరెక్టర్ డాక్టర్ ఎ చంద్రశేఖర్ లు పాల్గొం టారు. పూర్తి వివరాలు కోసం 7013342667 ను సంప్రదించాలనీ కోరారు.

## నేడు విద్యుత్ ఉందని ప్రాంతాలు

మధురవాడ : మహా విశాఖ పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషను 11కెవి పరిధిలో మిధిలాపురి ఉడా కాలొనీ పీడర్ సంబంధించిన చెట్టు కొమ్మలు తొలగింపు మరియు ఎబి స్విచ్ మరమ్మత్తులు కారణంగా ఈ రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు రెవిన్యూ లే అవుట్, ఆర్టీసీ డిపో, మొగదారమ్మ గుడి, వికలాంగుల కాలొనీ, సైబర్ వాలీ లే అవుట్, పాట మధురవాడ, సబ్ రిజిస్ట్రారర్ కార్యాలయం, షిప్ యార్డ్ లే అవుట్,మిధిలాపురి లే అవుట్ తదితర ప్రాంతాలల్లో జోన్ 3 డివిజనల్ ఇంజనీర్ సింహాచలం నాయుడు ఆదేశాలు మేరకు విధ్యుత్ సరపరా నిలిపి చేయనున్నట్లు వినియోగదారులు సహకరించ వలసినిదిగ అదనపు ఇంజనీర్ డి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సింహాచలం దేవస్థానం పెట్రోలు బంకుల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు కోరుతూ ఈఓ కి వినతి



సింహాచలం : వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం పెట్రోలు బంక్ లో మంచినీరు తోపాటు టాయిలెట్ ఉండాలి ఉచితంగా వాహనాలకు గాలి నింపాలి అయితే సింహాచలం దేవస్థానం పెట్రోల్ బంకుల్లో మాత్రం చట్టం అమలు కావడం లేదు అసలే వేసవి కాలం మండే ఎండలు పెట్రోలు బంక్ లో మంచినీరు లేక పోవడంతో వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు, అయితే టాయిలెట్లు ఉన్నా కేవలం స్టాఫ్‌కు మాత్రమే ఉపయోగిస్తున్నారు. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.

గనుక వినియోగదారుల రక్షణ చట్టం-2019 ప్రకారం అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాల్సిందిగా సింహాచలం దేవస్థానం పెట్రోలు బంకుల్లో మంచినీరు, సౌకర్యం కొరకు సింహాచలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారిని శ్రీమతి యమ్.సూర్యకళ గారికి వినియోగదారుల హక్కుల సంస్థ చినగదిలి మండల కన్వీనర్ విజినిగిరి.బాలభానుమూర్తి ఆధ్వర్యంలో సీఆర్ఓ విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లోగిశ.గణేష్, సీఆర్ఓ 89వ వార్డ్ ప్రెసిడెంట్ కె.వి.సంతోష్ కుమార్ తో కలసి వినతి పత్రం అందజేయగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారిని యమ్.సూర్యకళ సానుకూలంగా స్పందించి వెంటనే మంచినీరు, మరియు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



మధురవాడ : తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ నాయకులు సోమవారం పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి 6 వ వార్డ్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు ల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈ కార్యక్రమం లో సర్వదేముళ్ళు, గిరి, బలరాం,

నక్క. రమణ, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు అలాగే 7వ వార్డు లో టీడీపీ కార్పొరేటర్ పి.మంగమ్మ చేతుల మీదగా వృద్దులకు పండ్ల పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పి.నర్సింగ్ రావు, పి .రాము, పి .రమణ జానకి, పి. వాసు, పి .నాయుడు పి.లక్ష్మణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గెడ్డల రక్షణకు చర్యలు



విశాఖపట్నం : మురికి వాడల్లో గెడ్డల రక్షణకు చర్యలు చేపట్టనున్నట్లు 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ పెర్కొన్నారు. ఈమేరకు ఉత్తర నియోజక వర్గం 53 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ , గ్రీన్ గార్డేన్స్ తదితర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం ఆయన పర్యటించారు . ఈ మేరకు కోలనీలో ఉన్న గెడ్డకు రక్షణ గోడలేదని దింతో వర్షాలు కురిసే సమయంలో గెడ్డకు ఇరువైపుల మట్టి కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు . అదే విదంగా గెడ్డ రక్షణ గోడ నిర్మించి సమీప ప్రజల సౌకర్యార్థం గెడ్డపై వంతెన నిర్మించాలని కోరారు . స్పందించిన ఆయన సమస్యను మేయర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ .బాబ్జి , కోలని వాసులు పాల్గున్నారు .

## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 41వ ఉచిత హొమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 41 వ ఉచిత హొమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో 140 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హొమియో మందులు అందజేశామని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు టి.జగన్నాథ రావు, టి. జె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కె.ఎస్. ఎన్ మూర్తి, కె .చంద్ర శేఖర్ రావు, కె.వి భానోజిరావు, కె. శ్రీనివాసరావు,మరియు ఫౌండేషన్ సభ్యులు గంధ రాము, ఊడికల లక్ష్మణ్ రావు,మొకర శంకర్, నమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వంతురాలైన మహిళకు కార్పొరేషన్ లో సముచిత స్థానం కల్పించాలి



విశాఖపట్నం : న్యాయవాది .ఐ ఎం అహమ్మద్...... అక్కయ్యపాలెం మార్చి 29.....న్యాయవాది,55వ వార్డు మహిళా కార్పొరేటర్ కె వి ఎన్ శశికళ. సీనియర్ న్యాయవాది వెల్ఫర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు ఐ ఎం అహమ్మద్ ను సోమవరం ఆయన పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ విశాఖ పోర్ట్ కాలుష్యం, వాహన కాలుష్యం, ఆహారకల్తీ, పండ్లలో. కార్బయిడ్ ఉపయోగించడం, కూరగాయలలో రసాయనాలు కలపడం తదితర ప్రజా సనస్యలపై న్యాయవాది ఐ ఎం అహమ్మద్ చేస్తున్న వివరాలను తెలుసుకొని ఈ సమస్యల పరిష్కరానికి తనవంతు కార్పొరేషన్ లో పోరాడుతానని అన్నారు.ఐ ఎం అహమ్మద్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదిగా ఉండి కార్పొరేటర్ గా గెలిచిన ఉన్నత విద్యా వేత్త ఐన కె వి ఎన్ శశికళ సేవలు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఐన విశాఖ కార్పొరేషన్ లో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి అవకాశం కలిపించాలని ,తద్వారా విద్యా వేత్త ఐన శశికల సేవలు న్యాయవాదిగా,సంఘ సేవకురాలిగా మరింత ఉపయోగకరంగా వుంటాయని అన్నారు. అనంతరం బార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది చిన్నారాజ్,న్యాయవాదులు బోసు,పైలా శ్రీను,తదితరుల ఆధ్వర్యంలో న్యాయవాది ఐ ఎం అహమ్మద్ కార్పొరేటర్ శశికళ ను ఘనంగా సత్కరించారు.

## సంగివలస మూడు అమ్మవార్ల గుడికి 906గ్రాముల వెండి బహూకరణ



భీమునిపట్నం: తగరపువలస దగ్గర ఉన్న సంగివలస 3అమ్మవార్ల గుడికి విజెఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు వెండి సామాగ్రిని బహూకరించారు. వెండి దాతలు హైదరాబాద్ కు చెందిన వెంకటేశ్వరరావు దంపతులు. వీరు 906 గ్రాముల వెండిని అమ్మవారికి ఇవ్వడంతో వారి పేరుతో గంట్ల శ్రీనుబాబు పూజారికి దాతల పేరుమీద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కోరాడ శ్రీను, రాంబాబు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వైరస్ పట్ల నిర్లక్ష్యం వీడండి

*గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు*

గొలుగొండ : కరోనా వైరస్ పట్ల విద్యార్థులు నిర్లక్ష్యం చేయవద్దని గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం గొలుగొండ మండల గురుకుల కళ్శాశాలలో విద్యార్థులకు కరోనా వైరస్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లాలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతీ ఒక్కరూ మాస్కులు ధరిస్తూ బౌతిక దూరం పాటించాలన్నారు. శానిటైజర్లు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలల సంక్షేమానికి చేయూత నివ్వండి

### : సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం : బాలల హక్కులు పరిరక్షణ వారి సంక్షేమానికి చేయూతనిచ్చి సహకరించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం నేతృత్వంలోని నగర ఫోరం ప్రతినిధులు మేయర్ జి.హరి వెంకట కుమారికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల పదవీ భాద్యతలు చేపట్టి సందర్భంగా సోమవారం మేయర్ క్యాంప్ కార్యాలయంలోని ఆమెను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల ఫోరం సైకాలజీ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె.జగ్గారావు,లీగల్ సెల్ అధ్యక్షురాలు ఎ.ప్రవీణ లు జీవీఎంసీ పరిధిలోని వివిధ పాఠశాలల్లో నెలకొన్న ప్రాథమిక సమస్యలు,దీర్ఘకాలిక సమస్యలు,అంగన్వాడీ నూతన భవనాలు నిర్మాణానికి స్థలాల కేటాయింపునకు ప్రాధాన్యత నివ్వాలని ఆమె దృష్టి కి తీసుకొచ్చారు, అలాగే బాలలు,మునిసిపల్ పాఠశాలల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కౌన్సిల్ సమావేశాల్లో ప్రత్యేక చర్చ కోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు. దీనికి స్పందించిన నగర మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కొన్నేళ్లుగా జిల్లా వ్యాప్తంగా అందిస్తున్న బాలల హక్కుల సాధన వారి సంక్షేమానికి ఎనలేని సేవలందిస్తున్న అంశాలను తాను గమనిస్తున్నానన్నారు,సీఆర్పీఎఫ్ తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతీ అంశానికి జివిఎంసి కౌన్సిల్ లో తగిన ప్రాధాన్యత ఇచ్చేలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారు బి.ఆదిమూర్తి, కార్యదర్శులు పి.శేఖర్,ఎం.కళ్యాణి,ఎస్.కరుణాకర్, చినతల్లి,బి.ఎల్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### హింసా ప్రవృత్తికి మూలమెక్కడ?

గాంధీజీ అహింసా సిద్ధాంతం చాలా విస్తృతమైంది. ఆచరణలోనే కాదు, ఆలోచనలో కూడా అహింసా సిద్ధాంతాన్ని ఆయన ప్రవచించారు. సాంఘిక కార్యాచరణలో అనుసరించే క్రమశిక్షణా పద్ధతి మాత్రమే కాక, ఆలోచనా విధానాన్ని క్రమబద్ధం చేసుకోవడం ద్వారా జీవిత విధానాన్నే అహింసా సిద్ధాంతానికి అనుగుణంగా మలచుకోవడం ఆయన సిద్ధాంతంలోని విశిష్టత. మరో మాటలో చెప్పాలంటే గాంధీజీ అహింసా సిద్ధాంతం అనేది మనసులో బాగా నాటుకొని పోవలసిన సిద్ధాంతం. ఆచరణలోనూ, ప్రవర్తనలోనూ దాని ప్రదర్శన మానసిక స్థితి బాహిర ప్రదర్శన మాత్రమే. అయితే మామూలుగా మనం హింస గురించి మాట్లాడుకునేటప్పుడు మనం చర్చించే హింస, సాంఘిక కార్యాచరణ క్రమంలో బయటపడుతున్న హింస గురించే కాని, మానసిక స్థితి గురించి కాదు.

అటు సాంఘిక కార్యాచరణలకూ, ఇటు వ్యక్తిగత కార్యాచరణకూ కొన్ని పద్ధతులను నిర్ణయించిన గాంధేయ విధానం- గాంధీజీ సిద్ధాంతాలూ ఒక పునాదిగా, మార్క్సిజం మరో పునాదిగా, ఆధునిక సాంఘిక శాస్త్రం మరో పునాదిగా తీసుకొని అధ్యయనం చేసినట్లయితే, ఈ వైఖరులను వివేచన చేసుకోవడానికీ, నూతన పద్ధతులనూ, విలువలనూ రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది. పునాది ఏదైనా కానీ ఈ సమస్యను గురించి క్షుణ్ణంగా అధ్యయనం చేయడం ఈనాటి ముఖ్యావసరమనేది నిర్వివాదాంశం.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు గాంధీజీ అన్నట్లు మెజారిటీ ఏకపక్షపాలనగా మారే ప్రమాదం ఉన్నది కనుక ప్రజాస్వామ్యంలో మైనారిటీలకు కొన్ని రక్షణలు కల్పించవలసి ఉంటుంది. పేదలు మైనారిటీలుగా రూపొందిన అమెరికాలో ఇది నేటి ప్రధాన సమస్య.

విభిన్న సమాజాల మధ్య సామూహిక హింసా చర్యలను గురించి లేదా సాంఘిక కార్యాచరణ సాధనంగా హింసను వాడటాన్ని గురించి పోల్చి చర్చించడానికి మనం పూనుకున్నప్పుడు ఆయా సమాజంలోని వ్యక్తులలో- మానవ ప్రవృత్తిలోనే హింసాయుత వైఖరులు అధికంగా ఉండటం కారణమనే నిర్ణయానికి రావడంవల్ల తరుచుగా తప్పటడుగు వేయడం జరుగుతుంది. అయితే మన సమాజంలో మొదటినుంచీ ఉండి ఇప్పటికీ కొనసాగుతూ, ఇటీవలి కాలంలో మరింత తీవ్రతను సంతరించుకున్న వైఖరులను జాగ్రత్తగా ప్రశాంత చిత్తంతో పరిశీలించినట్లయితే పై నిర్ధారణ విధిగా వాస్తవికం కానక్కర లేదని తేలుతుంది. అందువల్ల హింసా ప్రవృత్తులకు అనుకూలమైన వైఖరి పెరుగుతున్నదనుకున్నప్పుడు మనం మానసిక ప్రవృత్తినీ, సాంఘిక పరిస్థితులనూ జాగ్రత్తగా వివేచన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. హింసాయుత వైఖరులకు ప్రధానంగా బాధ్యత వహించేవి ఈ పరిస్థితులే.

పోరాటం లేకుండా ఏ కోరికా సిద్ధించదనీ, ఏ కాస్తో హింసలేకపోతే ఏ పోరాటమూ ప్రభావము చూపదనే విశ్వాసం హింసా చర్యలు పెచ్చరిల్లడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. దీనికి ప్రధాన కారణం, మారిన పరిస్థితులకు అనుగుణంగా మన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అవసరమైనంతమేర బాధ్యతాయుత వైఖరిని పెంపొందించుకోకపోవడం. అంటే దీని అర్థం స్వాతంత్రం రాకపూర్వం ఉన్న ప్రభుత్వాలు చాలా బాధ్యతాయుతంగా ఉండేవని కాదు. అయితే అవి బాధ్యతాయుతంగా ఉండాలని ఎవరూ ఆశించలేదు. స్వపరిపాలనకు అనుకూలంగా చెప్పిన కారణాల్లో ఇది కూడా ఒకటి. ప్రజలకు మేలు చేకూర్చి, ఆర్తులను ఆదుకోవలసిన బాధ్యత గల మన ప్రభుత్వ యంత్రాంగం నేడు ప్రజల సమస్యలనూ, వారి ఆకాంక్షలను అవగాహన చేసుకొని వారికి సంతృప్తిని కలిగించే చర్యలు చేపట్టేవిధంగా ఎదగకపోవడం విచారకరం. పరిపాలనా యంత్రాంగంతో సంబంధం ఉన్న అనధికార బృందం సభ్యులు అప్పుడప్పుడూ బాధ్యతాయుత వైఖరిని ప్రదర్శిస్తున్న మాట నిజమే కానీ, సంకుచిత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాలను సాధించుకోవడంలో తృప్తి పడి ప్రధాన సమస్య పరిష్కారం గురించి అంతగా పట్టించుకోవడం లేదు.

## మర్రిపాలెంలో అభివృద్ధికి 'బాటలు' వేస్తున్న సర్పంచ్



కొయ్యూరు : కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో నూతన సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ చంటి అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. సోమవారం పంచాయతీ నిధులతో 200 మీటర్ల సిసి రోడ్డును వేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల జెడ్పీటీసీ అభ్యర్థి వారా నూకరాజు, డౌనూరు ఎంపిటిసి అభ్యర్థి బిడిజన అప్పారావు, గదబపాలెం మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు, నాయకులు సురేష్, పట్నాయక్, కళ్యాణం, చలపతి, కొండలరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మీ ఇంటి వద్దకే సేవలు

### - ఘనంగా ఫటాఫట్ హోమ్ డెలివరీ యాప్ ప్రారంభం



అక్కయ్యపాలెం : విశాఖవాసులకు కావలసిన అన్ని నిత్యావసర వస్తువులు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఫటాఫట్ యాప్ ప్రారంభించడం అభినందనీయమని కార్పొరేటర్లు పి వి సురేష్, కంపా హనోక్ లు అన్నారు.అక్కయ్యపాలెం లో నూతనంగా ఏర్పాటు చేసిన యాప్ కార్యాలయాన్నీ సోమవారం వారు ప్రారంభించారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు నిత్యావసర వస్తువుల పంపిణీకి అనేక యాప్ లు ఉన్నపటికీ ఫటాఫట్ యాప్ నిత్యావసర వస్తువులతో పాటు అన్ని రకాల సేవలు వినియోగదారుల ఇంటి వద్దకు చేరువ చేయడం హర్షణీయమన్నారు. సంస్థ ఎండి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఇతర యాప్ లకు భిన్నంగా తమ సంస్థ వినియోగదారులకు కావలసిన అన్ని వస్తు, వాహనాలు అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. నగర వాసులు అందరూ తమ యాప్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చెక్కుచెదరని ప్రజాభిమానం టిడిపి సొంతం

- బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి
- కోట్ల మందితో కూడిన అతి పెద్ద ఉమ్మడి తెలుగు కుటుంబం టీడీపీ
- మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : గడిచిన నాలుగు దశాబ్దాలుగా చెక్కుచెదరని ప్రజాభిమానంతో కొనసాగుతున్న తెదేపా బలం కార్యకర్తలు , నాయకులేనని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు .

తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ఉన్న టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో బడుగు , బలహీనవర్గాలకు అండగా నిలిచేందుకు ఎన్టీఆర్ స్థాపించిన తెదేపా 40 వ ఆవిర్భావ దినోత్సవం చేసుకోవడం ఆనందనీయమని తెలిపారు . తెదేపా ఒక రాజకీయ పార్టీగా కంటే కోట్ల మందితో కూడిన అతి పెద్ద ఉమ్మడి తెలుగు కుటుంబంగా అందరితో ఆత్మీయానుబంధం ముడి వేసుకుందని పేర్కొన్నారు . క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు , సుశిక్షితులైన నాయకులున్న తెదేపా అధినేత చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రగతికి , ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని గంటా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాఖ పర్యటనలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య సోమవారం మురళి నగర్ లో నివాసం ఉంటున్న బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు భరణికాన రామారావు నివాసానికి వెళ్లారు. జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కు భరణికనా రామారావు కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా తమ నివాసానికి ఆహ్వానం పలికారు. పూల గుచ్ఛం ఇచ్చి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం ఆర్ కృష్ణయ్య తోపాటు బీసీ సంఘం ప్రతినిధులు భరణికాన రామా రావు నివాసంలో అల్పాహారాన్ని స్వీకరించారు.



## పంచాంగం

| మాసం : తదియ రా. 6.25<br>స్వాతి మ.1.45 వ.రా. 6.57ల 8.26 | మంగళవారం<br>30-03-2021 |
| --- | --- |

**మేషం** : భార్య, భర్తల మధ్య మనస్పర్ధలు సమసిపోతాయి. వైద్య రంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. స్త్రీలకు పనివారలతో సమస్యలు తలెత్తినా నెమ్మదిగా సమసిపోతాయి. **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకటు కుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. **మిథునం** : ఉపాధ్యా యులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. మానసిక ఆందోళనవల్ల పెద్దల ఆరోగ్యం విషయంలో సంతృప్తి కానరాదు. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. **కర్కాటకం** : ఆకస్మిక ప్రయాణాలు వాయిదా పడ తాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయ మనం పాటిం చండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తా లకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. **ధనుస్సు** : ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. **మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. **కుంభం** : గృహంలో నూతన వస్తువులను అమర్చుకోగలుగుతారు. **మీనం** : ప్రింటింగ్ రంగాల వారికి బకా యిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువు లకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.




గ్రేటర్ విశాఖ 47వ వార్డు కప్పరాడ లో తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా కార్యదర్శి తమ్మినేని మోహన్, గ్రామ అధ్యక్షుడు చెంగల శీను బాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ, మాజీ కార్పొరేటర్ కొట్రా కన్నారావు, యాగటిఆదిలక్ష్మి, మహేష్, నూకరాజు, మేఘనాథ్ దాసు, శేషగిరి, ధనరాజు, కె చక్రవర్తి మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాలలో కోవిడ్ వ్యాక్సినేషన్

## పరిశీలించిన తహశీల్దార్ రాంబాయి



అచ్యుతాపురం : 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని తహశీల్దార్ రాంబాయి అన్నారు . సోమవారం నునపర్తి గ్రామంలో కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు . అలాగే పెదపాడు సచివాలయంలో కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వైద్యధికారిణిలు అలేఖ్య , రజిని , వైసిపి నాయకులు కోనా బుజ్జి , మాజీ జడ్పీటిసీ జనపరెడ్డి శ్రీనివాసరావు , సర్పంచ్ లు చుక్క అనురాధ , జె అరుణ , సి హెచ్ ఒ వేణుగోపాల్ తదితరులు ఉన్నా రు .

# ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం



ములగాడ: తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ఎలుగెత్తి చాటిన ఆంధ్రుల అభిమాని, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ,అన్న స్వర్గీయ డాక్టర్: నందమూరి తారక రామారావు స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీ నేటికి 39వసంతాలు పూర్తిచేసుకుని 40వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభసందర్భంగా సోమవారం పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డులో తెలుగుదేశం కార్యాలయం వద్ద తెదేపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్డ్ అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వందనం చేశారు. ఈ సందర్భంగా మజ్జి మాలినాయుడు మాట్లాడుతూ పార్టీ స్థాపించి కూడు గూడు గుడ్డ అన్న నినాదంతో 9నెలల వ్యవధిలో అధికారాన్ని చేపట్టి అన్న నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి గా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగుబాలహీన వర్గాల హృదయాలను దోచుకున్న మహనీయులు నందమూరి తారకరామారావు అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఆ మహనీయుడు అడుగుజాడల్లో నడవాలని, పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో మనమందరం నడిచి పార్టీ కి పూర్వవైభవం తేవాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వార్డు నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### మూడవ వార్డ్ కార్పొరేటర్ గంటా అప్పల కొండ ఆధ్వర్యంలో ఘనంగా

## తెలుగుదేశం పార్టీ 39వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



భీమునిపట్నం: తెలుగుదేశం పార్టీ 39వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భీమిలి జోన్ 3వ వార్డులో రాష్ట్ర కమిటీ కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పాదయాత్రగా బయలుదేరి గంటస్థంభం వద్ద, చిన్న బజార్ జంక్షన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన 3వ వార్డు కార్పోరేటర్ గంటా అప్పలకొండ చేతులమీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.

అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ గంటా అప్పలకొండ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో పేద, మధ్యతరగతి, రైతులు, కర్షకులు గుండెల్లో నుండి పుట్టుకొచ్చిందే తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ.అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ చైతన్యం మొదలయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చురకల రమణ, తెలుగు మహిళా రాష్ట్ర నాయకులు గోడి అరుణ,1వ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, చిలకా నర్సింగరావు, కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, కాసరపు ఎల్లాజి, కొక్కిరి అప్పన్న, పిల్లా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాస్క్ ధరించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు



ములగాడ: కోవిడ్ నివారణకు ప్రతీ ఒక్కరూ మాస్క్ ధరించాలని,లేని యెడల చట్టపరమైన చర్యలు తప్పవని మల్కాపురం సి ఐ కూన దుర్గాప్రసాద్ హెచ్చరించారు. సోమవారం మల్కాపురం పోలీస్టేషన్ పరిధి సిందియా కూడలి వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వాహన దారులకు కోవిడ్ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసారు. మాస్క్ ధరించని వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సి ఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్ సెకండ్ వేవ్ విజృంభిస్తున్న వేళ ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని, సానిటైజింగ్ చేసుకోవాలని,భౌతిక దూరం పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర కమిషనర్ ఆదేశాలు మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే



ములగాడ: రాష్ట్రఅభివృద్ధి సంక్షేమం తెదేపాతోనే అని, ప్రస్తుత వైకాపా ప్రభుత్వ విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర తెదేపా కార్యదర్శి మూర్తి యాదవ్ పేర్కొన్నారు. విశాఖ ఇండస్ట్రీయల్ ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ లేబరు యూనియన్ ఆధ్వర్యంలో 61 వ వార్డు రామకృష్ణ పురం కూడలి హెచ్ పి సి ఎల్ లేబర్ గేటు సమీపం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవర అప్పలరాజు అధ్యక్షతన సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ సెక్రటరీ మూర్తి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వార్డు తేదేపా అధ్యక్షులు మజ్జి సోమేశ్ తేదేపా మహిళా నాయకురాలు సర్వసుద్ధి శ్రీ లక్ష్మి , జిల్లా టి ఎన్ టి యూ సి నాయకులు కన్నా రావు, 60వ వార్డు టి ఎన్ టి యూ సి అధ్యక్షులు పల్లా సోమేశ్వర రావు, యూనియన్ నాయకులు పెద్దాడ గిరీష్, అడ్డాల విజయ్ కుమార్, కోన అప్పలరాజు, సతీష్, కార్యకర్తలు అభిమానులు, తెదేపా సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింహాద్రి నాధున్ని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మి నరసింహ స్వామి వారిని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవరంనాడు దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న మంత్రి వర్యులకు అధికారులు స్వాగతం పలుకగా అనంతరం కప్పస్తంభం ఆలింగనం చేసుకొన్న మంత్రి వర్యులకు ప్రేత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఈఓ ఎం వి సూర్యకల తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ 98 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎర్ర వరం బాబు కర్రి అప్పలస్వామి కొలుసు ఈశ్వర్ రావు లంక సత్తిబాబు దాసరి కనకరాజు ఇతర వైసీపీ నాయకులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చోడమాంబిక అమ్మవారి మెరుపులు

## - చైర్మన్ పితాని చిరంజీవి



అచ్యుతాపురం : శ్రీ చోడమాంబిక అమ్మవారి మెరుపులు (పుట్టుక) ఏప్రిల్ 19 , పండగ ఏప్రిల్ 27 తేదిన జరుగుతాయని ఆలయ కమిటి చైర్మన్ పితాని చిరంజీవి తెలిపారు . సోమవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంనకు కూతవేటు దూరంలో చోడపల్లిలో వెలసియున్న శ్రీ చోడమాంబిక ఆలయంలో ఆలయ కమిటి , పెద్దలు సమావేశమై చోడమాంబిక అమ్మవారి పుట్టుక , జాతర మహోత్సవాల తేదీలు ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండిబోయిన బాను వెంకట్ , బీసీ కార్పొరేషన్ డైరక్టర్ వడిశల శ్రీనివాసరావు , మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు , వైస్ చైర్మన్ వడిశల త్రినాధ్ , వడిశల పెద్ద అప్పారావు , వడిశల శ్రీను , ఇల్లా లోకనాధం , కాకి శ్రీను , కాకి సోమునాయుడు , కాకి అవతారం , కాకి అప్పారావు , గెంజి వెంకట్ , గెంజి నారాయణరావు , ఆలయ కమిటి సభ్యులు కాకి నూకరాజు , వడిశల నాగేశ్వరరావు , వడిశల సన్యాసిరావు తదితరులు ఉన్నారు .

# దివీస్ ఆధ్వర్యంలో వెటర్నరీ క్యాంపు

భీమునిపట్నం : చిప్పాడ సుత్తమ్మ తల్లి ఆలయం వద్ద చిప్పాడ పంచాయతీ లోని ఉన్న 5గ్రామాలకు కలిపి దివీస్ ఆధ్వర్యంలో వెటర్నరీ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంను సర్పంచ్ వెంపాడ రమావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్క ఇంట్లో పెంపుడు జంతువులు కు ఎలాంటి వ్యాధులు రాకుండా, ఒకవేళ వచ్చిన కూడా వెంటనే చికిత్స చేయించుకునే విధంగా ఈ వెటర్నరీ క్యాంపు ను ఉపయోగించుకోవాలనీ తెలిపారు.

ఇందులో భాగంగానే ఆయా గ్రామాల్లో ఉన్న వ్యాధికి గురైన పశు వులను, పక్షులను, జంతువుల ను గుర్తించి వాటికి వెటర్నరీ డాక్టర్ లు చికిత్స చేసారు.దివీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దివీస్ సభ్యులు నాగరాజు, ఎన్.బాలకృష్ణ, ఎన్.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# గోసంరక్షణ ట్రస్ట్ కి రూ.1,01,116/- విరాళం



అన్నవరం..... తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ ట్రస్ట్ కి మల్కిపురం గ్రామానికి చెందిన ఎస్వీ రాంబాబు రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీ తో మే 6వ తేదీన రాంబాబు,ప్రమీళ దంపతులు పేరున గోపూజ జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు.

# తెలుగుజాతికి 40 ఏళ్ల అండ .....తెలుగుదేశం జెండా....



గాజువాక: తెలుగుజాతికి 40 ఏళ్ళు అండగా...తెలుగుదేశం జెండా నిలిచిందని 86వ వార్డ్ తెదేపా కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు అన్నారు. సోమవారం వార్డులో తెదేపా ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 86వ వార్డ్ కార్పొరేటర్ శ్రీ లేళ్ళ కోటేశ్వరరావు అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ యొక్క ఖ్యాతిని నియమాల్ని ఆయన కార్యకర్తలకి వివరించారు తెలుగుజాతికి 40 ఏళ్ల అండ ..తెలుగుదేశం జెండా.. తెలుగుదేశం బలం, బలగం వెన్నుచూపని కార్యకర్తలు, నాయకులే! అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ప్రత్యేకంగా ఓ విభాగం నడుపుతున్న దేశంలోని ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశమే అని అన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, నిరుపేదలు, బడుగులు స్వేఛ్ఛగా తలెత్తుకుని జీవించే సమాజాన్ని స్థాపించేందుకు రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్... 1982 మార్చి 29న హైదరాబాదులోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ వేదికగా, ప్రజల హర్షధ్వానాల మధ్య తన పార్టీ పేరు 'తెలుగుదేశం' అని ప్రకటించారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ కర్రి ఈశ్వరరావు, సెక్రెటరీ బొడ్డ రమణ, చల్లగుల్ల శ్రీనివాస్, సత్తిబాబు, వెంకట అప్పారావు, నూక అప్పారావ్, రాజన్ నాయుడు, మాడిస రమణ, శ్రీను, గొలగాని సన్యాసిరావు, సల్లాది వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మ వారి ఆలయం పదో వార్షికోత్సవం



గాజువాక : నియోజకవర్గం జీవీఎంసీ 74వ వార్డ్ దయాళ్ నగర్ క్వారీ రోడ్డు లో వెలసియున్న శ్రీశ్రీశ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మ వారి ఆలయం పదో వార్షికోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం గ్రామ మహిళలు 108 రకాల పిండివంటలతో సారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు (కేబుల్ మూర్తి) పాల్గొని అమ్మవారిని దర్శించుకుని సారీ ఊరేగింపు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ శ్రీ శ్రీ స్వర్ణ నూకంబిక అమ్మవారి వార్షికోత్సవాలు అనకాపల్లి నూకాలమ్మ తల్లి అమ్మవారి గుడి లో ఏ విధంగా అయితే పూజలు నిర్వహిస్తారో అదే విధంగా ఇక్కడ చేస్తుంటారని తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా టిడిపి అవర్భావ వేడుకులు



పరవాడ : మండలకేంద్రమైన పరవాడలో టిడిపి అవర్భావ వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తిహజరై పరవాడ సంతబయలు గల ఎన్టీఅర్ విగ్రహనికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరము అయన మాట్లడుతూ నిరుపేదలు పాలిట అపద్భాంధవుడు స్వర్గీయ ఎన్టీఅర్ రామారావు అన్నారు.

బడుగుబలహీన వర్గాల అశాజ్యోతి ఎన్టీఅర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాదరావు, మాజీఎం పిపిమాసవరపు అప్పలనాయుడు, పరవాడ టిడిపి జడ్పిటిసి అభ్యర్ది అట్టాసన్యాశి అప్పారావు, పైలరామచంద్రరావు, పైలచినఅక్కు నాయుడు, వియ్యపుచిన్నా పైలసన్యాశినాయుడు, కూండ్రపుమదు, మంత్రి గిరి ప్రసాద్ మండలములో గల మాజీ సర్పంచ్ లు తథితర్లు పాల్గోన్నారు.

పరవాడ మండలము రావాడపంచాయితీ పరిదిలో టిడిపిఅవర్భావ వేడుకులు ఘనంగా జరిగాయి.

ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వియ్యపుచిన్నాహజరై ఎన్టీఅర్ విగ్రహనికి పూలమాలవేసిఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తథితర్లు పాల్గోన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో 100% ఉద్యోగావకాశాలు గిరిజనులకే ఇవ్వాలి

### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కుమార్



పాడేరు : హుకుంపేట మండలంలో 40 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 1982 లో తెలుగు జాతి కోసం తెలుగు ప్రజల రాజకీయ చైతన్యం కోసం తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు గారు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏ లు ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీ రామారావుది అని గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు అన్నీ గిరిజనులకే ఇచ్చే విధంగా ఎన్టీ రామారావు గారు నిర్ణయం తీసుకున్నారని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 3 ను అమలు చేయకుండా తుంగలో తొక్కారని జీవో నెంబర్ 3 చట్టబద్ధత చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బడుగు బలహీన వర్గాలకు కూడు గూడు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ అని గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం మండలాలుగా ఏర్పాటు చేసి ప్రతి మండలంలో కాలేజీ ఏర్పాటు చేయడంలో ఐటీఐ పాలిటెక్నిక్ కాలేజీలు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్ని శాఖల్లో గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించింది గిరిజన ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీయేనని ఈరోజు ఆ పరిస్థితి లేదని గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర విఫలమైనవి అని తెలిపారు.

# ప్రమాణానికి కాదేది అనర్వం

### నాణ్యత కే అధిక ప్రాధాన్యం

### బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హెడ్ మరియు సైంటిస్ట్ బి సంధ్య .





నర్సీపట్నం : దైనందిత జీవితంలో మనిషి వాడే ప్రతి వస్తువు కి నిర్దిష్ట ప్రమాణాలను ఏర్పాటు చేస్తూ భారత ప్రభుత్వం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సంస్థ ద్వారా ఐఎస్ఐ మార్క్ ఉన్న వస్తువులను ప్రస్తుతం అందుబాటులో ఉంచిందని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆంధ్ర ప్రదేశ్ హెడ్ మరియు సైంటిస్ట్ బి సంధ్య అన్నారు. సోమవారం రూరల్ జిల్లాలోని నర్సీపట్నం రుత్తల కన్వెన్షన్ హాల్ నందు బంగారు వర్తక వ్యాపారులకు వినియోగదారులకు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బంగారం హాల్ మార్క్ లైసెన్స్ లేకుండా అమ్మడం నేరమని గుర్తించాలన్నారు. వినియోగదారులకు "బి ఐ ఎస్ కేర్ " అనే యాప్ ను పరిచయం చేసి అనుమానం వస్తే ఫిర్యాదు చేయాలని కోరారు. అంగన్వాడీ పిల్లలకు ఇచ్చే వస్తువులు లో పోషక విలువలు ఉన్నాయా లేదా, మనం తాగే నీటిలో నాణ్యత ఉందా లేదా, మనం కొనే బంగారంలో ఎంత నాణ్యత ఉంది అనే విషయాలు కచ్చితంగా ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మునిసిపాలిటీ నుండి ప్రతిరోజు ఎవరు పరీక్షలు నిర్వహించి ప్రజలకు నీటిని పంపిణీ చేస్తున్నారో నిర్ధారించుకోవాలి బాధ్యత వినియోగదారులకు ఉందన్నారు. జూన్ ఒకటో తేదీ నుండి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రిజిస్ట్రేషన్ లేని బంగారు దుకాణాలు పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేవలం 776 దుకాణాలు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ మర్రి సత్యనారాయణ, వినియోగదారుల సంఘాల మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోట ఉరట్ల నుండి దాసరి వెంకట రావు, గొలుగొండ నుండి హరేరామ, నాతవరం నుండి రమణయ్య, కొయ్యూరు నుండి హెలెన్, మాకవరపాలెం నుండి పాల్గొన్నారు. నర్సీపట్నం వర్తక సంఘ అధ్యక్షులు రాజా, ఎలమంచిలి వర్తక సంఘం నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమ ఏర్పాటు చేసి ఆహ్వానం పలికిన స్థానిక బీసీ కాలనీలో ఉన్న వినియోగదారుల సేవా సంఘం నాయకులు పసుపులేటి ప్రభాకర్ తో పాటు మెప్మా సిబ్బంది సీఎం లలిత పలువురు పత్రిక విలేకరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభాకర్ కి లలితకు సైంటిస్ట్ ఇతర నాయకులు కలిసి సన్మానాలు చేశారు. దీనికి ముందు సైంటిస్ట్ సంధ్యకు చైర్మన్ సత్యనారాయణ ఘనంగా సన్మానం జరిపారు.

# కరోనాపై అప్రమత్తంగా ఉండండి

### - మాస్కులు ధరించడం , సోషల్ డిస్టెన్స్ పాటించండి - చోడవరం సీఐ సయ్యద్ ఇలియాష్ మహమ్మద్



చోడవరం: - కరోనా సెకండ్ వేవ్ దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చోడవరం సి ఐ సయ్యద్ ఇలియాష్ మహమ్మద్ అన్నారు. చోడవరం పట్టణంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కరోనా పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. చోడవరం పట్టణంలో సోమవారం సి ఐ మహమ్మద్, ఎస్ ఐ అట్టాడ వి భూషణ రావు పలు ప్రాంతాల్లో కరోనా పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా మార్కులు ధరించాలని, శానిటైజర్ లు వాడాలని, ఒకే చోట గుంపులు గా ఉండకుండా సోషల్ డిస్టెన్స్ పాటించాలని కోరారు. మాస్కులు లేకుండా కస్టమర్లు షాపు వద్దకు వస్తే వ్యాపారులు అనుమతించవద్దని, షాపులలో శానిటైజర్ లు మెయింటెన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



పాడేరు : తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాడేరు స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి సోమవారం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత 40 ఏళ్లుగా ప్రజల పక్షాన నిల్చొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. మైదాన ప్రాంతాలలతో పాటు విశాఖ ఏజెన్సీలో కూడా తెలుగుదేశం హయాంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగిందని ఆమె గుర్తు చేశారు. ముఖ్యంగా గిరిజనులకు జీవో నెంబర్ 3 అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నందమూరి తారక రామారావు 1986వ ఏడాదిలో ప్రత్యేకంగా గిరిజనుల కోసం ఏర్పాటు చేశారన్నారు. అదే తరుణంలో గత రెండేళ్ల వ్యవధిలో పరిపాలించిన తెలుగుదేశం పార్టీ కూడా ఈ జీవో నెంబర్ 3ను కొనసాగిస్తూ వచ్చిందని, నేడు అధికారంలో ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ జీవో నెంబర్ 3 ను పూర్తిగా తీసేసింది అని ఆమె ధ్వజమెత్తారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో లో నిత్యావసర సరుకులు రేట్లు తరచుగా పెంచి సామాన్యుడి బ్రతుకు భారంగా చేస్తుంది ప్రభుత్వమని ఆమె అన్నారు. అలాగే( బి. ఏ.ఎస్) బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ద్వారా ఒక విద్యార్థిని, విద్యార్థులకు ఏడాదికి 30 వేల రూపాయలు ప్రభుత్వం ద్వారా సాయం అందే దని ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి అమ్మఒడి తీసుకువచ్చి 14 వేల రూపాయలు అందిస్తున్నప్పటికి చాలా మంది విద్యార్థుల తల్లులు ఖాతాల్లో జమ కాలేదని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా డీజిల్ పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆమె మండిపడ్డారు. గతంలో రాష్ట్ర ప్రజలు ఎన్నడూ ఎదుర్కొని ఇబ్బందులకు ఇప్పుడు పడుతున్నారని ఆమె వివరించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి నిద్రమేల్కొని రాష్ట్ర ప్రజలను కాపాడవలసిన పూర్తి బాధ్యత ఉందని ఆమే అన్నారు. ఈ కార్యక్రమంలో బొర్ర. నాగరాజు, బోర్ర విజయ రాణి,రోబ్బి రాము, యువ నాయకులు కోడా వెంకట సురేష్ కుమార్, బాలరాజు, గంగ పూజారి శివ, బుద్ధ జ్యోతి కిరణ్, కోట్ట గిల్లి రమేష్ నాయుడు, కూడి రామ్ నాయుడు, బుజ్జి, సూర్య మాణిక్యం, కళ్యాణం, భూరెడ్డి నాగేశ్వర రావు, సోమనా రామకృష్ణ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు
## ఆదాయం 21 రోజులకు రూ.84.56 లక్షలు



అన్నవరం.......తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు సోమవారం నిర్వహించారు. గడచిన 21 రోజులకు గాను సత్యదేవుని హుండీల ఆదాయం రూ.84,56,109/- (ఎనభై నాలుగు లక్షల,యాభై ఆరు వేల,నూట తొమ్మిది రూపాయలు)రాగా బంగారం 29 గ్రాములు,వెండి 693 గ్రాములు,యుయస్ఏ కరెన్సీ 12 డాలర్లు మరియు ఇతర విదేశీ కరెన్సీ లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్లు సారాతో ఇరువురు అరెస్టు



గొలుగొండ : మండలంలో పాతమల్లంపేట పంచాయతీ శివారు నిమ్మగడ్డ గ్రామంలో 20 లీటర్ల నాటుసారాతో ఇద్దర్ని అరెస్టు చేసినట్లు గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. ఉల్లి గంగరాజు, ఆర్.అప్పారావుల వద్ద పది లీటర్ల చొప్పున ఇద్దరి వద్ద వేరువేరుగా పట్టుకోవడం జరిగిందని కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై తెలిపారు.

## టీనేజ్ అమ్మాయిల్లో థైరాయిడ్ సమస్య

ఇటీవల కాలంలో థైరాయిడ్ సమస్య ఎక్కువగా టీనేజ్ అమ్మాయిల్లో కనిపిస్తోంది. టీనేజ్‌లో ఉండగానే ఈ వ్యాధిని గుర్తించి తగిన పోషకాహారం, వైద్యుడు సూచించిన మందులు వాడినట్లయితే 40-50 సంవత్సరాల మధ్యకాలంలో వచ్చే రుతు సంబంధ వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని వైద్యులు సూచిస్తున్నారు. మానవ శరీరంలోని వినాళ గ్రంధులలో ఈ థైరాయిడ్ ఒక గ్రంథి. మన శరీర వ్యవస్థనంతటినీ మెదడు తన అదుపులో ఉంచుకుంటుంది. ఒక ప్రణాళిక ప్రకారం మెదడు తన దైనందిన కార్యక్రమాలను నిర్వహించేందుకు రెండు అత్యంత కీలకమైన వ్యవస్థలపై ఆధారపడుతుంది. అందులో ఒకటి నాడీ వ్యవస్థ. రెండవది వినాళ గ్రంథి వ్యవస్థ దీనినే ఎండోక్రైన్ వ్యవస్థ అంటారు. ఈ ఎండోక్రైన్ వ్యవస్థలో అతి ముఖ్యమైన గ్రంథి థైరాయిడ్ గ్రంథి. సాధారణంగా థైరాయిడ్ గ్రంథి రెండు గ్రంథుల సముదాయం. అవి థైరాయిడ్ గ్రంథి ఒకటి మరొకటి పేరా థైరాయిడ్ గ్రంథి. థైరాయిడ్ గ్రంథి తైరాక్టిన్, (టి 4), ట్రై అయిడో తైరోనిన్ (టి 3) అనే హార్మోన్లను విడుదల చేస్తుంది. పేరా థైరాయిడ్ గ్రంథి పేరా థైరాయిడ్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కాల్షియం వినియోగాన్ని నియంత్రిస్తుంది. నేడు థైరాయిడ్ సమస్య ప్రతి ఆరుగురు మహిళల్లో ఒకరికి తప్పక ఉంటోందని సర్వేలు సూచిస్తున్నాయి.

వెనకటికాలంలో పోషకాహార ఫలితంగా ఎక్కువగా థైరా యిడ్ సమస్య ఉండేదికాదు. అయితే ఇటీవలకాలంలో ఈ థైరాయిడ్ గ్రంథి అస్తవ్యస్తంగా మారి ఆడవారు, చిన్న పిల్ల లలో ఎక్కువగా బాధపడటం మనం చూస్తున్నాం.

**వ్యాధికి మూలం :** శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ మనల ను శరీరంలో రోగాలను వృద్ధిచేసే సూక్ష్మక్రిములనుండి రక్షి స్తుంది. అయితే రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే అపరిపక్వ ఆహారాన్ని తీసుకోవడం వలన, విషతుల్యమైన ఆహారం శరీ రంలో పంపించడం వలన మనలో రోగ నిరోధక శక్తి నశించి. అంతర్గత వ్యతిరేకశక్తులు అధికం అయ్యాయి. కలుషితమైన నీరు తాగడం, ఆధునిక ఆహారపు అలవాట్లు, వాయుకాలుష్య వంటి ప్రాకృతిక అసహజాలవలన కూడా థైరాయిడ్ సమస్య లు అధికమవుతున్నాయి.చెట్లు నరికివేత ప్రక్రియతో ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ డైయాక్సైడ్ శాతం వాతావరణంలో పెరిగిపోవడం కూడా ఈ సమస్యకు కారణం. ఇటీవల కాలం లో రోగాలను త్వరితగతిన తగ్గేందుకు కొన్నిరకాలైన మందు ల ప్రభావంతో థైరాయిడ్ సమస్య అధికమవుతోంది. అలాగే కొన్నిరకాలైన ఎలర్జీకలి గించే ఆహారపదార్థాలను తెలియకుం డా తినేయడంతో జలుబు,తుమ్ములు,దగ్గు,ఆస్మా, చర్మంకమి లిపోవడం,జుట్టు రాలి పోవడం, కళ్లమంటలు, దురద వంటి వ్యాధుల తీవ్రతను తొలిదశలోనే గుర్తించలేకపోవడం.

**మానసిక ఒత్తిడి :** ఆహారపుఅలవాట్లకు తోడుమనం నిత్యం అనేక సమస్యలతో సతమతం అవుతుంటాం. అధిక ఒత్తిడితో అనేకమానసిక రుగ్మతలకుగురవు తున్నాము. థైరాయిడ్ సమ స్యకు ఇది కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. ఆర్థిక సమస్య లు, ఇంటి సమస్యలు, బైటి సమస్యలు ఇలా

ఉదయం లేచిన దగ్గరనుంచి రాత్రి పడుకోబోయేదాకా అనేక ఒత్తిళ్లకు గురవు తుంటాము. అయితే నేటి ఆధునిక కాలంలో మగవారి కన్నా ఆడవారిలోనే ఈ ఒత్తిడి శాతం అధికంగా ఉండటం గమనా ర్హం. ప్రతిరోజూఇంటిల్లిపాది చాకిరీచేసుకుంటూ తాను కూడా ఆఫీసుకు వెళ్లి మళ్లీ వచ్చీరాగానే

- *(తరువాయి రేపటి సంచికలో..)*




# గుడ్డు ఒక్కటే.. ఉపయోగాలెన్నో



కొంత మంది తమను తమూ ఎగ్ టేరియన్స్ గా చెప్పకుంటుంటారు. అందుకు కారణం వారు మాంసాహారం తీసుకోకపోయినా గుడ్డులో అధిక పోషకాలు ఉన్నందు వల్ల, గుడ్డును తినడానికి ఎక్కువగా ఇష్టపడటం వల్ల ఎగేటేరియన్లుగా ఫిక్స్ అయిపోతారు. అంతే కాకుండా గుడ్డును మాసాంహారం అంటారు. కానీ చాలా మంది శాకాహారంగా నే భావిస్తున్నారు కాబట్టే శాకాహారులు కూడా గుడ్డును తినడం మొదలు పెట్టేసారు. గుడ్డులో చెప్పుకోలేనన్ని ఆరోగ్యప్రయోజనాలు మొండుగా ఉన్నాయి. గుడ్డు మంచి పౌష్టికాహారం. చిన్నపిల్లలు మొదలుకొని, ముసలివారి వరకు డాక్టర్లు గుడ్డు తినమని చెబుతారు. కోడిగుడ్డు ఎదిగే పిల్లలకు చాలినన్ని ప్రొటీన్లను అందజేస్తుంది. పోష కాహారలేమితో బాధపడేవారిని రోజుకో గుడ్డు తినాల్సిందిగా వైద్యులు సలహాలిస్తుంటారు. గుడ్డులో పలురకాల లవణాలు, అరుదైన లవణాలతో పాటు ఫాస్పరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్‌లు ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి మేలుచేసేవే. ప్రతి రోజూ గుడ్డు తినడం వల్ల గుండెజబ్బు వస్తుందని వేడిచేస్తుందనే భావన చాలా మందిలో ఉంటుంది. కానీ ఈ అభిప్రాయంలో వాస్తవం లేదు. వారంలో వారం రోజులు గుడ్డు తిన్నా కూడా దాని కారణంగా ఎటువంటి గుండెజబ్బులూ రావడానికి ఆస్కారం లేదని వైద్య నిపునులు అంటున్నారు. నిజానికి కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు తలెత్తుతాయి కానీ, కాలేయం కొలెస్ట్రాల్ ని ఉత్పత్తి చేయాలంటే ఆహారంలో హానికారక శాచురేటెడ్, ట్రాన్స్ ప్యాట్లు ఉన్నప్పుడే అది సాద్యం అవుతుంది. నిజానికి గుడ్డు అనేక పోషకాల మిళితం. ఇందులో శరీరానికి అవసరమయ్యే అన్నీ కీలకమై విటమిన్లు, ఖనిజాలు, మేలు చేసే అన్ శాచురేటెడ్ కొవ్వులు, మాంసకృత్తులు లభిస్తాయి. బరువును కూడా తగ్గిస్తుంది. అలాఅని ఒక రోజుకు నాలుగు గుడ్లును తినడం మంచిది కాదు. గుడ్లను సరైన పద్దతిలో ఉడికించి ఒక రోజుకు ఒకటి రెండు గుడ్లును తినవచ్చు. కాబట్టి గుడ్డువల్ల కొన్ని నిజాలతో పాటు..మరికొన్ని హెల్గ్ బెనిఫిట్స్ గురించి తెలుసుకుందాం...

*కోడి గుడ్డుతో ఉపయోగాలు...*

**1. గుడ్డు పౌష్టికాహారం:** శరీరానికి కావల్సిన పోషకాలన్నీ ఇందులో ఉంటాయి. ముఖ్యంగా 9 డిఫరెంట్ టైప్స్ అమినో ఆసిడ్స్ ఇందులో పుష్కలంగా ఉన్నాయి.

**2.బరువు తగ్గడానికి:** బరువు తగ్గేందుకు గుడ్డు పనికొస్తుంది. అందులో ఉన్న నాణ్యమైన ప్రొటీన్ల వల్ల గుడ్డు తీసుకోగానే కడుపు నిండినట్టుగా అవుతుంది. ఎక్కువ ఆహారం తీసుకోనివ్వదు... అందువల్ల పరిమిత ఆహారం తీసుకొని బరువును నియంత్రించుకోగలుగుతారు. గుడ్డు తక్కువ క్యాలరీలు శక్తిని ఇస్తుంది సాధారణ సైజు గుడ్డు 80 క్యాలరీలు శక్తిని అందిస్తుంది కాబట్టి డైటింగ్‌లో ఉన్నవారు కూడా గుడ్డును తీసుకోవచ్చు.

**3.కంటి ఆరోగ్యానికి:** కోడి గుడ్డు తింటే దృష్టికి ఎంతో మేలు కలుగుతుంది. రోజు గుడ్డు తినేవారికి ఐ సైట్ మరియు శుక్లాలు వచ్చే అవకాశం బాగా తగ్గుతుంది. గుడ్డులో విటమిన్-ఎ ప్రధానమైన జీవపోషకం. ఇది గుడ్డులోని పచ్చసొనలోనే అధికం. కంటి దోషాలు లేకుండా ఉండాలంటే జింక్, సెలీనియం, విటమిన్-ఇ ఇందులో అధికంగా ఉన్నాయి.

**4. పిల్లల పెరుగుదలకు:** పిల్లల పెరు గుదలకు మంచిది. పిల్ల మెడడుకు ఆరోగ్యాన్నిచ్చే పదార్థాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డుసొనలో 300 మైక్రోగ్రాములు కోలిన్ అనే పోషక పదార్థం ఉంది. ఇది మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మెదడులో సమాచార రవాణాన్ని మెరుగుపరుస్తుంది, మెదడు నుండి సంకేతాలు వేగంగా చేరవేయడంలో కూడా కోలిన్ ప్రాత్ర వహిస్తుసంది.

**5.మహిళల ఆరోగ్యానికి:** గుడ్డులో ఉన్న ఐరన్ శరీరం చాలా సులభంగా గ్రహిస్తుంది. అలా గ్రహించే రూపంలో ఐరన్ ఉన్నందున గుడ్డు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడే శక్తి గుడ్డుకి ఉందని కొన్ని పరిశోధనల్లో తేలింది. ఇందులో క్యాల్షియం కంటే విటమిన్ డి ఎక్కువ.

**6.గుండె ఆరోగ్యానికి:** గుండె కండరం నిరంతరంగా పనిచేయడానికి ప్రోటీన్ అవసరం. అది గుడ్డులోని తెల్లసొనలో అపారంగా ఉంటుంది. గుండె కండరాలు పనిచేయడానికి పచ్చసొనలో ఎక్కువగా కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి 12 ఖనిజాలు, 12 రకాల విటమిన్లు ఉంటాయి.


**7.ఒత్తిడి:** ఒత్తిడిని తగ్గించే శక్తి గుడ్డులో ఉంది. తెల్లసొనలో హిస్టోడిన్, పచ్చసొనలో జింక్, కోలిన్, అయోడిన్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. వీటితో కొత్త మేధస్సు కణాలు ఎప్పటికప్పుడు ఉత్పత్తి అవుతుంటాయి. ఫలితంగా ఒత్తిడి నుండి కాపాడటమే కాక జ్ఞాపకశక్తిని, వ్యాధినిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు.

**8. మధుమేహం:** జీవనశైలిలో వ్యాధుల్లో మధుమేహం ఒకటి. గుడ్డులోని తెల్లసొనలో ఉండే ప్రోటీను ప్యాక్రియాస్ గ్రంథిని నిర్మించి, జింక్, క్రోమియం ద్వారా ఇన్సులిన్‌కు జీవక్రియ కలుగజేస్తుంది. ఇన్సులిన్ అడ్డంకిని తొలగించడానికి ఉపయోగపడే విటమిన్-ఇ, దాన్ని మెరుగుపరచడానికి కావాల్సిన మేగ్నీషియం, బయోటిన్, నియోసిన్ అనే విటమిన్లు గుడ్డులోని పచ్చసొనలో అపారం. ఐతే టైప్ 2 డయాబిటీస్ ఉన్నవారు గుడ్డును వాడరాదు. రిస్క్‌ను ఎక్కువ చేస్తుందని రిపోర్టులున్నాయి.

**9.బోలు ఎముకల వ్యాధి:** శరీరంలోని అస్థిపంజరం నిర్మాణానికి ముఖ్యమైన పోషకాలు గుడ్డులోని పచ్చసొనలో అధికంగా ఉంటాయి. ఎముకలకు కాల్షియం ముఖ్యం. దీన్ని గ్రహించడానికి విటమిన్-డి, ఎముకల్లో జరిగే జీవ రసాయనిక ప్రతి క్రియలన్నింటిలో మెగ్నీషియం చాలా అవసరం. విటమిన్-కె, ఫోలిక్ యాసిడ్, బి6, బి12 గుడ్డులో అధికంగా ఉంటాయి.

**10. కేన్సర్ నివారణి:** గుడ్డులోని పచ్చసొనలో అనేక యాంటి యాక్సిడెంట్లు ఉన్నాయి. విటమిన్-ఎ, కెరోటిన్ ద్వారా లూమీప్లేమిన్, లూమీక్రోమిన్ అనే యాంటి యాక్సిడెంట్లు ద్వారా రొమ్ము క్యాన్సర్‌ను నివారించొచ్చు. లూటిన్, జియాక్సాంథిన్ ద్వారా చర్మ క్యాన్సర్‌ను నిరోధించొచ్చు. గుడ్డు పచ్చ సొనలోని విటమిన్-ఇ క్యాన్సర్ కణాలను క్షీణించేలా చేస్తుంది.

# నవ్వే ఆరోగ్యానికి ఎంతో మేలు




ఆయుష్షను పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...!నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షను పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే...జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు.

జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షను క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్ధంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం (పాజిటివ్ థింకింగ్)తో ఆలోచిం చడం అలవాటు చేసుకోవాలి.




మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హోవర్డ్ ఎస్. క్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు.

660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు క్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు. కాబట్టి ఇలాంటి వారు తమ శరీర బరవుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటున్నారు వైద్యులు. అలాగే ధూమపానం, మద్యపానం చేయకుండా నియమానుసారం వ్యాయామంతోబాటు ఆహారం కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

మనిషి వయసు పెరిగేకొద్ది తాము తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చేయాలని, శారీరక సంబంధాలను క్రమపద్ధతిలో పాటిస్తూ, ఆర్థిక స్థితిగతులపై అవగాహన పెంచుకోవాలని, శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా మానసిక పరిపక్వతను పెంచుకోవాలని వైద్యులు డాక్టర్. బీకీ లేవీ సూచిస్తున్నారు. తమ ఆయుష్షను పెంచుకునే విషయంలో భాగంగా ముదిమి వయసును నియంత్రించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలనుకూడా పాటించాలని లేవీ తెలిపారు. ముదిమి వయసు ప్రారంభమైందని తెలియడంతోనే సానుకూల ధోరణిని అవలంబిస్తే సమస్యే ఉత్పన్నం కాదని ఆయన సూచిస్తున్నారు. ఆయుష్షను పెంచుకునే విషయంలో భాగంగా తమ వ్యక్తిగత జీవితంలో మార్పులు తీసుకురావాల్సివుంటుంది. వ్యక్తిత్వమనేది స్థిరమైన జీవితం.

కాని ఆలోచనలను నిలుపుదల చేస్తే ముదిమి వయసునుకూడా దూరం చేయవచ్చని మానసిక వైద్యనిపుణులు చెబుతున్నారు

# ఇబ్బందిపెట్టే గురక



మన పక్కన పడుకున్న వాళ్లు ఎవరైనా గురక పెడుతుంటే మనకు నిద్ర పట్టదు. గురకలు కూడా రకరకాలుగా పెడుతుంటారు. కొన్ని గురకలు భయాన్ని పుట్టిస్తాయి. పాశ్చాత్య దేశాల్లో మొగుడి గురక తట్టుకోలేక విడాకులకై కోర్టులకు పరుగెత్తిన వాళ్లూ ఉన్నారు. గురక పెట్టేవాళ్ళు రాత్రి సరిగ్గా నిద్రపోక పగలు కునికి పాట్లు పడుతూ వాహనాలు నడిపేటప్పుడు యాక్సిడెం ట్లు చేస్తారని పలు అధ్యయనాల్లో తేలింది.

### గురక అంటే ఏమిటి?

శ్వాస లోపలికి తీసుకునేప్పుడు ముక్కు నుంచి స్వరపేటిక వరకు ఎక్కడైనా నాళాలు సన్నబడ్డా, శ్వాసద్వారాలు మూసుకుపోయినా, గాలి లోపలికి బలవంతాన తీసుకుంటున్న ప్పుడు వచ్చే శబ్దమే గురక. నాళాలు సన్నగా ఉండడంతో బలవంతాన గాలి తీసుకోవాల్సి వస్తుంది కాబట్టి గురకలో గాలి ఎక్కువ తీసుకుంటు న్నారేమో అనిపిస్తుంది చూసేవారికి. గొతులో ఉండే కండరాల బిగువు తగ్గినప్పుడు అంగిట్లో చివరి భాగాన ఉండే కండరం సాఫ్ట్ పాలట్‌తో బాటు చుట్టుపక్కల ఉన్న ఫారింక్స్ కండ రాలు, కొండ నాలుక బలంగా లోప లికి పీల్చే గాలి వల్ల కంపిస్తాయి. ఈ కంపనం వల్ల వచ్చే శబ్దమే గురక.

నిద్రలో బలవంతాన తీసుకున్న గాలిని తిరిగి సన్నని శ్వాసనాళాల ద్వారా బయటకు నెట్టడం కష్టమైనిశ్వాస నోటి ద్వారా కూడా జరుగుతుంటుంది. అప్పుడు పెదాలు కంపించి కొన్ని రకాల శబ్దాలు వస్తుం టాయి. ముక్కు దూలం వంకరగా ఉన్నా, అడినాయిడ్స్, టాన్సిల్స్ ఉన్నా శ్వాసమార్గం సన్నబడుతుంది. ఊపిరి తేలిగ్గా లోపలికి వెళ్ళదు. గురక వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. మెలకువగా ఉన్నప్పటికన్నా నిద్ర పోయేటప్పుడు శ్వాస సరిగా ఉండేట్లు శస్త్రచికిత్స చేయించుకోవాలి. అడినాయిడ్స్, టాన్సిల్స్ గాని ఉంటే తీయించాలి. థైరాయిడ్ వ్యాధి ఉన్న వాళ్ళు థైరా యిడ్ హార్మోన్లు తీసుకోవాలి. ఊబ కాయంతో బాధపడేవారు బరువు తగ్గించుకోవాలి. నిద్ర, నిద్రకు సంబంధించిన రుగ్మతపై అవగాహన పెరుగుతున్న తరుణంలో శ్వాససం బంధిత వ్యాధులు- గురక ఈ రుగ్మతలలో భాగమేనని గుర్తించారు. నిద్రలో 10 సెకన్ల పాటు శ్వాస ఆగిపోవడాన్ని ఆప్నియా అని, 50 శాతం కంటే తక్కువ గాలి పీల్చడాన్ని హైపాప్నియా అని అంటారు. వీటికి తోడు రక్తంలో ఆక్సిజన్ పరిమాణం కూడా బాగా తగ్గుతుంది. అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ఆప్నియా (ఒఎస్ఎ) శ్వాస ప్రక్రియ జరుగుతున్నా ముక్కు-గొంతుకలో అడ్డంకుల వల్ల శ్వాస ఆగిపోతుంది. ఆ తరువాత గురక రావడం ఒక సైకిల్‌గా వస్తుంది.

## వేసవిలో జాగ్రత్తలు

వేసవిలో చర్మాన్ని కాపాడుకోవడం కోసం అన్ని వేళలా తగిన క్రీములు, ఫేస్ ప్యాక్ లు వేసుకోవడం వంటివి చేయాలి. తరచూ ముఖాన్ని చల్లని నీటితో కడిగి శుభ్రం చేసుకో వాలి. అలాగే ముఖంపై ఉండే మృతకణాలను తొలగించుకునేందుకు ప్రయత్నించాలి.

ఉదయాన్నే లేచి మీ ముఖాన్ని కొబ్బరి నీళ్లతో కడుకొంటే ముఖం ఫ్రెష్ గా కాంతివంతంగా తయారవుతుంది. చర్మం సంరక్షణలో అలోవెరా గుణాలు కలిగిన సన్ స్క్రీన్ ను రాసుకోండి. చర్మానికి కావలసిన తేమ అందుతుంది. తాజా పండ్లు, పండ్లరసాలు, చల్లని మజ్జిగను తాగాలి. పండ్ల రసాలను తాగడమే కాకుండా వీలైతే పండ్ల గుజ్జుతో ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. తద్వారా పండ్ల గుణాలు మీ చర్మానికి చేరతాయి. ముఖంతో పాటు, చేతులు, కాళ్లు, కేశాలు మిగతా శరీర భాగాలను ఎండ నుంచి కాపాడుకోవాలి. ఇందుకోసం విటమిన్లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి. శరీరాన్ని పటిష్టంగా ఉంచుకునేందుకు ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ బ్యాలెన్డ్ల ఆరోగ్యాన్ని సొంతం చేసుకోండి.

# ధర్మ జాగృతి కోసం తిరుమల యాత్ర

- దళిత గిరిజనులతో కలిసి పయనమైన ఉత్తర పీఠాధిపతులు
- జెండా ఊపి యాత్రను ప్రారంభించిన స్వరూపానందేంద్ర
- 31వ తేదీన తిరుమలేశుని దర్శనం
- ధర్మ పోరాటాలకు విశాఖ శ్రీ శారదాపీఠం పుట్టినిల్లు లాంటిదన్న పీఠాధిపతులు












విశాఖసిటీ / పెందుర్తి : ధర్మ జాగృతి కోసం దళిత గిరిజనులతో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన తిరుమల యాత్ర ప్రారంభమైంది. చినముషిడివాడలోని పీఠం ప్రాంగణంలో పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. సింహాచలం తొలిపావంచా వద్ద స్వామి స్వాత్మానందేంద్ర కొబ్బరికాయ కొట్టి యాత్రను కొనసాగించారు. సోమవారం మధ్యాహ్నం ప్రారంభమైన యాత్ర 31వ తేదీ తిరుమలగిరుల్లో ముగుస్తుంది. విశాఖ శ్రీ శారదాపీఠానికి ఉత్తర పీఠాధిపతులుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం స్వాత్మానందేంద్ర స్వామి తెలుగు రాష్ట్రాల్లో హిందూ ధర్మ ప్రచార యాత్రకు శ్రీకారం చుట్టారు. యాత్ర ముగింపు కార్యక్రమాన్ని విభిన్నంగా చేపట్టాలన్న ఉద్దేశ్యంతో దళిత గిరిజనులతో తిరుమలకు పయనమయ్యారు. 25 బస్సుల్లో భగవన్నామ సంకీర్తన చేస్తూ ముందుకు సాగుతున్నారు. గిరిజనులు దళితులు గోవింద నామాన్ని పట్టిస్తున్నారు. యాత్ర ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించు కుంది.

ఈ సందర్భంగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహా స్వామి మాట్లాడుతూ ధర్మ పోరాటాలకు, ధర్మ జాగృతికి విశాఖ శ్రీ శారదాపీఠం పుట్టినిల్లు లాంటిదని అన్నారు.శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి చేపట్టిన హిందూ ధర్మ ప్రచార యాత్ర తెలుగు రాష్ట్రాల్లో పూర్తవుతోందని, తదుపరి ఆసేతు హిమాచలం యాత్ర కొనసాగిస్తారని ప్రకటించారు. విశాఖ శ్రీ శారదాపీఠం గురించి అనేకమంది తప్పుడు ప్రచారం సాగిస్తున్నా, పీఠానికి మాత్రం ధర్మ ప్రచారమే ముఖ్యమని స్పష్టం చేశారు. స్వాత్మానందేంద్ర స్వామి హిందూ ధర్మ ప్రచార యాత్రలో దేవాలయ వ్యవస్థకు సంబంధించిన అనేక లోపాలను గుర్తించారని తెలిపారు. తాము గుర్తించిన లోపాలతో ఒక నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పిస్తామని వివరించారు.

### అప్పన్న తొలిపావంచ నుండి గిరిజనులతో తిరుమల

యాత్రకి బయలుదేరిన శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేద్ర సరస్వతి మహాస్వామి



సింహాచలం: విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేద్ర సరస్వతి మహాస్వామి వారు సుమారు 1200 మంది గిరిజనులతో 25 బస్సు లలో తిరుమల వెంకన్న యాత్రకి సింహాచలం తొలిపావంచ వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి యాత్ర బయలుదేరారు. సింహాచలం చేరుకున్న స్వామీజీ కి దేవస్థానము ఈఓ ఎంవీ సూర్యకళ ట్రస్ట్ బోర్డు సభ్యులు మేళతాళాలు మంగళ వాయిద్యాల కోలాటాల నడుమ ఘనస్వ గతం పలుకగా తోళిపావంచ వద్ద పుజలుచేసి స్వామీజీ తిరుమల బయలుదేరారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ గిరిజనులతో శారదా పీఠం కు ప్రత్యేక అనుబంధం ఉందని హిందూధర్మప్రచార యాత్రలో భాగంగా మారుమూల గ్రామాల్లోని గిరిజనులకు శ్రీ వేంటేశ్వరస్వామి దర్శనం కల్పిస్తున్నామని ఇటువంటి కార్ర్యమాలు వలన హిందూ ధర్మం మరింత విస్తృతం అవుతుందని స్వామీజీ అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎర్ర వరంబాబు దాసరి రాజు కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కర్రి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న ఏపి సిఎండి ఎన్.శ్రీకాంత్



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వార్ని ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్ కో సిఎండి నాగులపలి.శ్రీకాంత్ ఆదివారం శ్రీ స్వామి వార్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేశారు.అనంతరం ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ సభ్యులు పర్వత. పూర్ణచంద్ర ప్రసాద్ దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్,దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాధరావు శ్రీ స్వామివారి షీల్డ్,శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.

## మహారాష్ట్ర, దిల్లీలో ఆగని కరోనా విజృంభణ

*ముంబయి/దిల్లీ: దేశంలో కరోనా మహమ్మారి విజృంభణ ఆగడంలేదు. మహారాష్ట్ర, దిల్లీలలో రికార్డు స్థాయిలో కొత్త కేసులు నమోదవుతున్నాయి. సోమవారం మహారాష్ట్రలో 31వేలకు పైగా కొత్త కేసులు రాగా.. దిల్లీలో చాలా రోజుల తర్వాత మళ్లీ 1900 కేసులు రావడం కలవరపెడుతోంది. కొవిడ్ కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు అమలు చేస్తున్నప్పటికీ వ్యాప్తి కొనసాగుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది.*

*మహారాష్ట్రలో గడిచిన 24గంటల్లో 31,643 పాజిటివ్ కేసులు, 102 మరణాలు నమోదు కాగా.. ఈ వైరస్ బారి నుంచి 20,854మంది కోలుకున్నారు. ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 1,94,95,189 శాంపిల్స్ పరీక్షించగా.. 27,45,518మందిలో వైరస్ వెలుగు చూసింది. వీరిలో 23,53,307మంది కోలుకొని డిశ్చార్జి కాగా.. 54,283మంది మృత్యువాతపడ్డారు. ప్రస్తుతం 3,36,584 క్రియాశీల కేసులు ఉన్నాయి. పుణెలో అత్యధికంగా 59,475 యాక్టివ్ కేసులు ఉండగా.. ముంబయిలో 46,248, నాగ్‌పుర్ 45,322, ఠానే 35,264, నాసిక్ 26,553 చొప్పున ఉన్నాయి.*

## జాగ్రత్తలు పాటించి కరోనాను అరికడదాం

- ఎస్పి బొడ్డేపల్లి కృష్ణారావు



అచ్యుతాపురం : జాగ్రత్తలు పాటించి కరోనాను అరికడదామని జిల్లా ఎస్ పి బొడ్డేపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో కరోనా నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి తుహిన్ సిన్హా , సి ఐ నారాయణరావు , ఎస్ ఐ లు లక్ష్మణ రావు తదితరులు ఉన్నారు.

## మానవ సేవకు ప్రతిరూపాలుగా నిలుస్తున్న పోలీసులు

- *కుళ్లిన శవాన్ని మోసుకెళ్లిన రాంబిల్లి పోలీసులు*
- *ఎస్.ఐ మరియు సిబ్బందిని అభినంధించిన విశాఖపట్నం రేంజ్ డి.ఐ.జి,విశాఖ జిల్లా ఎస్.పి.*



విశాఖ క్రైమ్ : మానవ సేవకు ప్రతిరూపంలా నిలుస్తున్న జిల్లా పోలీసుల తీరుకు ప్రశంశలు జల్లు కురిపించారు. విశాఖ జిల్లా రాంబిల్లి మండలం సీతపాలెం సముద్ర తీరంలో అనాథ శవాన్ని భుజాలపై 3 కి.మీ. మోసుకెళ్లిన ఎస్సై వి.అరుణ కిరణ్, సిబ్బంది. సీతపాలెం తీరానికి మృతదేహం కొట్టుకు రాగా.. రాంబిల్లి పోలీసులు గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేశారు. రక్త బంధువులు మృతదేహాన్ని తీసుకెళ్లాలని చుట్టుపక్కల గ్రామాలకు ఎస్సై సమాచారం అందించారు. మూడు రోజులైనా ఎవరూ రాకపోవడంతో మృతదేహం కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఈ స్థితిలో ఎస్సై వి.అరుణ్ కిరణ్ - ఏఎస్సై సి.హెచ్.లచ్చన్న దొర - హెడ్ కానిస్టేబుల్ ఏం.మసేను - కానిస్టేబుల్ జి.నర్సింగరావు - హెూంగార్డ్ బి.కొండబాబు సాయంతో మృతదేహాన్ని భుజాలపై మోసుకుని యలమంచిలి మార్చురీకి తరలించారు.

విశాఖ రేంజ్ డి.ఐ.జి.,

ఎల్.కె.వి.రంగారావు ఐ.పి.ఎస్., మంగళవారం రాంబిల్లి పోలీసు స్టేషన్ ఎస్.ఐ., మరియు సిబ్బంధిని తమ కార్యాలయమునకు పిలిపించి ప్రత్యేకంగా శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రంతో అభినంధించారు. జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్.పి., బి.కృష్ణారావు ఐ.పి.ఎస్., వీరిని ప్రత్యేకంగా శాలువాతో ఘనంగా సన్మానించి నగదు పురస్కారాలను అంధించారు.

డి.ఐ.జి., మాట్లాడుతూ రేంజ్ పరిధిలో ఉన్న మూడు జిల్లాలలో పోలీసులు మానవతా దృక్పధంతో పనిచేస్తున్నారని ఈ విధంగా పోలీసులు ప్రజలకు చేరువ అవ్వడం ప్రశంశనీయమని అన్నారు.

ఈ కార్యక్రమములో నర్సీపట్నం ఏ.ఎస్.పి. తుహిన్ సిన్హా ఐ.పి.ఎస్., - ఎస్..అప్పలనాయుడు, డి.ఎస్.పి., డి.ఎస్.బి., జి.వి.రమణ, ఇన్స్పెక్టర్, డి.ఎస్.బి. తదితరులు పాల్గొన్నారు.



***విశాఖ పర్యటనలో భాగంగా మురళీనగర్ విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ను, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు భరణికనా రామారావు ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న విజయభాను తెలుగు దినపత్రిక బ్యూరో చీఫ్ చిన్నబాబు సనపల***



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com